రాయలసీమ అభివృద్ధిపై చంద్రబాబు చర్చకు సిద్ధమా

------- మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సవాల్ -------

విశాలాంధ్ర-తిరుపతి : రాష్ట్రంలో పెండింగ్ ప్రాజెక్టులు, రాయలసీమ అభివృద్ధి పై చంద్రబాబుతో బహిరంగ చర్చకు తాను సిద్ధమని రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సవాలు చేశారు. కుప్పం వేదికగా చర్చలకు రావాలని చంద్రబాబుకు సవాల్‌చేశారు. మంగళవారం ఉదయం తిరుపతిలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాయలసీమపై చంద్రబాబుకు చిత్తశుద్ధి లేదని ఈ ప్రాంత ప్రజలు ఆయనను నమ్మరని పెద్దిరెడ్డి స్పష్టం చేశారు. 14 ఏళ్ల ముఖ్యమంత్రిగా తానేం చేసాడో రాయలసీమ వాసులకు చెప్పిన తర్వాతే పర్యటనకు రావాలని హితవు పలికారు. సొంత నియోజకవర్గమైన కుప్పంలో అభివృద్ధి చేయని చంద్రబాబు రాయలసీమ గురించి ప్రాజెక్టుల గురించి పర్యటన చేయడం సిగ్గుచేటు అన్నారు. 14 సంవత్సరాలుగా ముఖ్యమంత్రిగా పనిచేసిన బాబు ప్రాజెక్టులు ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. ఇన్ని రోజులు గుర్తుకురాని రాయలసీమ ఎన్నికల సమీపించడంతో నేడు గుర్తు వచ్చిందని ఎద్దేవా చేశారు. రాయలసీమ అభివృద్ధి పట్ల చంద్రబాబుకు చిత్తశుద్ధి గాని, ప్రేమ కానీ లేవు అన్నారు. ఆయన మాటలు ప్రజలు నమ్మే స్థితిలో లేరని పేర్కొన్నారు. కుప్పం కేంద్రంగా రాయలసీమ అభివృద్ధిపై చర్చించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని చంద్రబాబు ఈ సవాళ్లను స్వీకరించాలని పేర్కొ న్నారు. ఈ విలేకరుల సమావేశంలో జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, చిత్తూరు ఎమ్మెల్యే ఏ శ్రీనివాసులు, టిటిడి బోర్డు సభ్యుడు పోకల అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

‘ఛలో ఢిల్లీ’ ఉద్యమానికి సర్పంచుల సంఘీభావం

విశాలాంధ్ర-తొట్టంబేదు: సర్పంచుల చాంబర్ ఆధ్వర్యంలో రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షులు బాబు రాజేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన ‘ఛలో ఢిల్లీ’ ఉద్యమానికి తొట్టంబేడు మండలం కొణతనేరి సర్పంచ్ గాలి బాలాజీ నాయుడు, రాష్ట్ర పంచాయతీ చాంబర్ సంఘం కార్యదర్శి పామంజి సుబ్రహ్మణ్యం సంఘీభావం తెలియచేశారు. రేణిగుంట విమానాశ్రయం నుంచి మంగళవారం ఢిల్లీ బయలుదేరిన సర్పంచ్ లను వీరు రేణిగుంట విమానాశ్రమయంలో కలిశారు. ఉద్యమానికి తాము మద్దతు ఇస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఏపీలో సర్పంచులకు రావాల్సిన రూ.6,800 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధం లేకుండా కేంద్రం నేరుగా పంచాయతీ అకౌంట్లో నిధులు జమ చేయాలని కోరారు. అభివృద్ధి నిధులు పంచాయతీ సర్పంచులే వాడుకునే విధంగా ఉండాలన్నారు. సర్పంచులకు రావాల్సిన నిధులలో రూ.360 కోట్లు మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసి , ఆ నిధులను సర్పంచులు డ్రా చేసుకునే అవకాశం లేకుండా బ్యాన్ చేసిందని... ఈ అక్రమ జీవోను వెంటనే రద్దు చేయాలన్నారు. సర్పంచులకు ప్రజలకు సేవ చేసే భాగ్యాన్ని కల్పించాలని డిమాండు చేశారు. సర్పంచి గ్రాంటుని సర్పంచులు ఉపయోగపడే విధంగా అధికారాలు లేకుండా చేసిందన్నారు. ఈ డిమాండ్లను రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వారు కోరుకున్నారు. ఢిల్లీ కేంద్రమంత్రులను కలసి సమస్యలు వివరించనున్నట్లు ఈ సందర్భంగా వారు చెప్పారు.

మండలంలో ఓటర్ల జాబితా పరిశీలన వేగవంతం చేస్తాం

విశాలాంధ్ర- సత్యవేదు: మండలంలో కొనసాగుతున్న ఓటర్ల జాబితా పరిశీలనను వేగవంతం చేస్తామని స్థానిక తహసిల్దార్ షేక్ జరీనా చెప్పారు.మంగళవారం సత్యవేడు రెవిన్యూ కార్యాలయంలో ఓటర్ల జాబితా పరిశీలనపై వివిధ రాజకీయ పక్షాలతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా తహసిల్దార్ షేక్ జరీనా మాట్లాడుతూ ఓటర్ జాబితా పరిశీలన సజావుగా జరిగేందుకు రాజకీయ పార్టీల నాయకులు కూడా సహకరించాలని కోరారు. మండలంలో ఓటర్ జాబితా సర్వేను బిఎల్వోలు సమగ్రంగా చేపడుతు న్నారని తెలిపారు. డోర్ టు డోర్ ఓటర్ల సర్వే ప్రక్రియకు 50 మంది బిఎల్వోలు,పదిమంది సూపర్వైజర్ లను నియమించినట్లు వివరించారు.డోర్ టు డోర్ వాటర్ వెరిఫికేషన్లో భాగంగా ఇప్పటివరకు నియోజకవర్గ వ్యాప్తంగా 11 వేల ఇళ్లను బిఎల్వోలు సందర్శించి వాటర్లో జాబితాను పరిశీలించినట్లు ఆమె తెలిపారు.సాంకేతికత లోపం కారణంగా ఓటర్ పరిశీలన కాస్త మందుకొడిగా సాగుతుందని ఆమె తెలిపారు.అయినప్పటికీ ఈ ప్రక్రియను ఆగస్టు 21 నాటికి పూర్తిచేస్తామని తెలిపారు.ఏమన్నా ఫిర్యాదులు ఉంటే తమ దృష్టికి తీసుకు రావాల్సిందిగా తెలిపారు. ఓటర్ల జాబితా సర్వేలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చ రించారు.ఈ నేపథ్యంలో ఓటరు జాబితా పరిశీలనపై వలు సమస్యలను రాజకీయ పక్షం నేతలు తహసిల్దార్ దృష్టికి తీసుకొచ్చారు.ఇందులో భాగంగానే సకాలంలో ఓటర్ల జాబితా సర్వేను పూర్తి చేయాలంటే బిఎల్ఏలతో సమావేశం నిర్వహించి పరిశీలన వేగవంతం చేయాలని వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ సుశీల్‌కుమార్‌రెడ్డి చెప్పారు.మండలంలో దాసుకుప్పం ,ఇరుగుళం, రాచపాలెం,తదితర గ్రామాల్లో తమిళనాడు చెందిన ఓట్లు భారీగా నమోదయి ఉన్నాయని దీనిపై దృష్టి పెట్టి తొలగించాలని సిపిఎం మండల నాయకుడు అరుణాచలం,ఇరుగుళం సర్పంచ్ శేఖర్ విన్నవిం చారు.ఈ కార్యక్రమంలో డీటీ రవిచంద్రబాబు,టిడిపి నాయకుడు దిలీప్, వైసీపీ నాయకులు అరూరు శేఖర్, వెంకటరమణ,సర్పంచ్ శేఖర్ మాజీ ఎంపీటీసీ మోహన్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

క్రీడలను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర -కోట: కోట మండలంలో అక్టోబర్‌లో నిర్వహించే ఆడుదాం ఆంధ్ర క్రీడలను విజయవంతం చేయాలని క్రీడల కన్వీనర్ వలి అహ్మద్ పేర్కొన్నారు.స్థానికమండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం పి.ఈ.టి లకు క్రీడలపై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రికెట్, వాలీబాల్,కబాడీ,కోకో,షటిల్ పోటీలు మండల,జిల్లా, రాష్ట్రస్థాయిలో జరుగుతాయన్నారు. ఈ పోటీలకు క్రీడాకారులు ఉత్సాహంతో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ పద్మావతి,ఎంపీడీవో భవాని, ఎంఈఓ 2 మస్తానయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆశాల కలెక్టరేట్ ధర్నాకి తరలిరండి

విశాలాంధ్ర-చిల్లకూరు: ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆగస్ట్ 7 వ తేదీన తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిర్వ హించనున్న ధర్నా విజయవంతం చేసేం దుకు ఆశా కార్మికులు తరలి రావాలని ఏఐటియుసి ఆశా కార్మికుల యూని యన్ గౌరవ అధ్యక్షులు సర్దార్ శివ , ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి చంద్ర శేఖర్ రెడ్డి, గూడూరు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి శశికుమార్‌లు కలసి చింతవరం , వరగలి మరి యు వల్లిపేడు ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలలోని ఆశాలతో మంగళవారం సమావేశం అయ్యారు. ఆశాల సమస్యలు పరిష్కారం అయ్యేవరకు రాజీ లేని పోరాటం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో చేస్తామని తెలిపారు. ఆశాల పనిభారం తగ్గిం చాలని, నాణ్యత కలిగిన సెల్ఫోన్లు , 4జి సిమ్ కార్డులు ఇవ్వాలని ఇఎస్ఐ మరియు పిఎఫ్ కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ ఐదు లక్షల నగదు ఇచ్చి జీతం లో సగభాగం పింఛన్ గా ఇవ్వాలని, పది లక్షల గ్రూపు ఇన్సూరెన్స్ లతో 15 రకాల డిమాండ్ పరిష్కారం కోసం కలక్టరేట్ ధర్నా ఆశా కార్మికులు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్మికుల జిల్లా నాయకులు పెంచలమ్మ , ప్రసన్న, ఇందిరమ్మ , సుబ్బ రత్నమ్మ , రమణమ్మ, రాజమణి తదితరులు పాల్గొన్నారు.

సొరకాయల పాలెంలో గడపగడపకు మీ హర్షిత్ కార్యక్రమం

విశాలాంధ్ర - రామచంద్రాపురం : చెవిరెడ్డిహర్షిత్‌రెడ్డి చేపట్టిన గడపగడపకు మీ హర్షిత్ రెడ్డి కార్యక్రమంలో భాగంగా మండలంలోని సొరకాయల పాల్యం, చల్లవారి పల్లి, పూజా వారి పల్లి, కమ్మపల్లి దళితవాడలలో మంగళవారం గడప గడపకు మీ హర్షిత్ " కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, హర్షిత్ రెడ్డి లను మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు. వారు ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను వివరించారు. వచ్చే ఎన్నికల్లో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆదరించాలని కోరారు. ప్రజా సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్క రించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఏవి బ్రహ్మానంద రెడ్డి, జెడ్పీటీసీ డిల్లీ రాణి, వైస్ ఎంపిపి కవిత భాస్కర్ యాదవ్, ఎంపిటిసిలు కొట్టే చంద్రశేఖర్ రెడ్డి,జి మునేంద్రబాబు, డివిజనల్ అధ్యక్షులు పాల పర్తి బాబు యాదవ్,తాతిరెడ్డి వెంకటరెడ్డి,ముచ్చేలి భాస్కర్ రెడ్డి, యన్ యోగానంధ్ రెడ్డి, మహేంద్ర రెడ్డి, లక్ష్మి పతిరెడ్డి,పానకం రామిరెడ్డి,గణపతి రెడ్డి, యస్ యస్ కోటి యాదవ్,భారతి శివన్నారాయణ,నెల్లేపల్లి వెంకటేష్,కరాటపు శంకర్, సెంథిల్ కుమార్, గజేంద్ర రెడ్డి, భాస్కర్ రాయలు, ఎంపీడీవో మహమ్మద్ రఫీ, తాసిల్దార్ చిన్న వేంకటేశ్వర్లు, ఇఓపిఆర్డి దేవిక, వ్యవసాయ అధికారి స్రవంతి,వైఎస్ఆర్ సిపి నాయ కులు, కార్యకర్తలు,ఇతరశాఖలఅధికారులు, సెక్రటరీ సుకుమార్, గ్రామ, సచివాలయం వాలంటీర్లు పాల్గొన్నారు.

యూనివర్సిటీ పర్యావరణాన్ని దెబ్బతీస్తే ఊరుకోం

అఖిలపక్ష విద్యార్థి సంఘాలు డిమాండ్

విశాలాంధ్ర -తిరుపతి : శ్రీ వెంకటేశ్వర యూని వర్సిటీలో మాస్టర్ ప్లాన్ రోడ్లను వ్యతిరేకిస్తూ విద్యార్థి, సంఘాలు యువజన సంఘాలు పరిశోధకులు మేధావులతో అధ్వర్యంలో స్థానిక శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో ఎడి బిల్డింగ్ నందు ధర్నా కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి విద్యార్థి సంఘాల నాయకులు నాయుడు , మాధవ్, చిన్న, ఆనంద్ గౌడ్, రామ్మోహన్, కొట్టే హేమంత్, మల్లకర్జున, శ్రీకాంత్, మహేంద్రా నాయక్,శివ శంకర్ నాయక్, మహేంద్రా నాయక్ తదితర, విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ ఎస్వీ యూనివర్సిటీలో మాస్టర్ ప్లాన్ రోడ్లను తీవ్రంగా వ్యతిరేకించారు. మాస్టర్ ప్లాన్ రోడ్లను వేయడం వల్ల యూనివర్సిటీలో విద్యార్థులకు ప్రశాంతత దెబ్బతింటుందని పచ్చని చెట్లు నాశనం అవుతాయని యూనివర్సిటీ కలుషిత వాతావరణం అవుతుందని ప్రత్యేకమైన భవనాల ప్రమాదం ఏర్పడే పరిస్థితి ఉందని విశ్వవిద్యాలయం విద్యార్థుల కోసం ఇందులో విద్యార్థుల మౌలిక వసతుల కోసం రోడ్ల నిర్మాణం ఉండాలే తప్ప ప్రజా అవసరాల కోసం విశ్వవిద్యాలయాన్ని వాడడం సమంజసం కాదని వారు ఆవేదన వ్యక్తంచేశారు యూనివర్సిటీ పరిరక్షణ కోసం ఎంతటి విద్యార్థి ఉద్యమాలకైనా అందరూ సిద్ధమని వారు తెలిపారు యూనివర్సిటీ చుట్టూ ప్రహరీ నిర్మించాలని వారు డిమాండ్ చేశారు. ఈ ప్రభుత్వం వారి స్వార్థాల కోసం ఒబెరాయ్ హోటల్ నిర్మాణం కోసం యూనివర్సిటీలో విద్యార్థుల్ని జీవితాలు నాశనం చేస్తామని విద్యార్థుల కోసం కేటాయించిన యూనివర్సిటీలో 100 అడుగులు 80 అడుగులు రోడ్ల నిర్మాణం చేస్తామని చెప్పడం ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నించారు. ఈకార్యక్రమంలో విద్యార్థి, విద్యార్థినిలు విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

విభిన్న ప్రతిభావంతుడికి ప్రథమ బహుమతి

విశాలాంధ్ర - బుచ్చినాయుదు కండ్రిగ : మండలంలోని వల్లమాల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి కి జిల్లా స్థాయి ప్రథమ బహుమతి మంగళవారం అందుకున్నాడు. పాఠశాల విద్యాశాఖ, సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి బాలుర ఉన్నత పాఠశాల వేదికగా నిర్వహించిన జిల్లా స్థాయి విభిన్న ప్రతిభావంతుల క్రీడా పోటీల్లోప ల్లమాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆరవ తరగతి చదువుతున్న కె.లీలాకుమార్ పరుగుపందెంలో మొదటి స్థానంలో నిలిచాడు. తిరుపతి జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ శేఖర్ చేతులమీదుగా పతకం, ప్రశంస ధ్రువపత్రం ను అందజేశారు.ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల విద్యాశాఖాధికారి బాలయ్య మరియు వల్లమాల పాఠశాల ప్రత్యేక ఉపాధ్యాయులు కె.గోపీకృష్ణ పాల్గొన్నారు ప్రధానోపాధ్యాయురాలు గాయత్రి పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థిని అభినందించారు.

కొత్త పింఛన్లు కోసం అవ్వా తాతల ఎదురుచూపులు

విశాలాంధ్ర -బాలాయపల్లి : వైఎస్సార్ పింఛను కానుక కింద కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారికి జులై 1వ తేదీన ప్రారంభమయ్యే పంపిణీలో పింఛను సాయం అందిస్తామని చెప్పిన ప్రభుత్వం ఆ మాటే మరిచిపోయింది.ఎప్పుడు మంజూరు చేస్తారు అనే దానిపై అధికారులు స్పష్టత ఇవ్వడం లేదు. దీంతో మండలంలో దాదాపు 3వందల మందికి పైగా దరఖాస్తుదారులు ఎదురుచూస్తున్నారు. ఏడాదికి రెండు విడతల్లో ఆరు నెలలకొకసారి (జులై, జనవరి) కొత్త పింఛను పంపిణీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఆ ప్రకారం ఈ ఏడాది జనవరిలో కొత్త పింఛన్లను మంజూరు చేసింది. అప్పటి నుంచి జూన్ వరకు దరఖా స్తులను అధికారులు స్వీకరించారు. వాటిని ఇప్పటికే రెండు విడతలుగా తనిఖీ చేసి దాదాపుగా 3 వందల మందిని అర్హులుగా గుర్తించారు.సంక్షేమ పథకాలు అందని వారికి జగనన్న సురక్ష కార్యక్రమం లో అందిస్తారని ఎదురుచూసిన కొత్త పింఛను దరఖాస్తుదారులు కు నిరాశ తప్పలేదు.సురక్ష కార్యక్రమం లో పాల్గొన్న అధికారులు ఆగస్ట్‌లో వస్తుంది అని చెప్పడం తో ఎంతో ఆశ గా ఎదురుచూసిన అవ్వ తాత లకు నిరాశే ఎదురయ్యింది ఒంటరి మహిళల పింఛను అర్హత వయసును పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకో వడంతో చాలా మంది అనర్హులుగా మారారు. ఆ కేటగిరీకి చెందిన వారి అర్హత వయసును 35 నుంచి 50 ఏళ్లకు పెంచుతూ గత ఏడాది జూన్లో ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. అయితే పాత నిబంధనల మేరకు గత సంవత్సరం జనవరి నుండి ఆరు నెలల వ్యవధిలో చాలా మంది ఒంటరి, అవివాహిత మహిళలు పింఛను కోసం దరఖాస్తు చేసుకున్నారు. ప్రభుత్వం సాయం అందిస్తుందని ఎదురుచూసారు తాజాగా వీరికి కూడా 50 ఏళ్ల నిబంధన వర్తింపజేయడంతో చాలా మంది అనర్హులుగా మారినట్లయింది.తమ అర్హత వయసు పెంచడం అన్యాయం అని ఒంటరి మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇకనైనా ప్రభుత్వం స్పందించి కొత్త పింఛన్లు మంజూరు చేయాలని దరఖాస్తుదారులు కోరుకుంటున్నారు.

రెండో పట్టణ షాదీమంజిల్ నిర్మాణానికి నిధులు: ఎమ్మెల్సీ

విశాలాంధ్ర - గూడూరు : రెండు నెలల్లో గూడూరులోని సయ్యద్ హాషిం హుస్సేనీ దర్గాలో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్సీ బల్లి కల్యాణ్ చక్రవర్తి అన్నారు. మంగళవారం గూడూరు పట్టణంలోని దర్గా వీధిలో ఉన్న దర్గా ప్రాంగణంలో షాపింగ్ కాంప్లెక్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 30 మా కుటుంబానికి ఈ ప్రాంత ముస్లింలతో విడదీయరాని అనుబంధం ఉందన్నారు. మా తండ్రి బల్లిదుర్గాప్రసాద్‌కు గూడూరులోని ముస్లిం సోదరులకు గత 30 సంవత్సరాలుగా ఎంతో అనుబంధము ఉందని షాదీ మంజిల్ నిర్మాణాన్ని మా తండ్రి పూర్తి చేశారని గుర్తుచేశారు. అదనపు భవన నిర్మాణానికి ఎంపీ నిధులు మంజూరు చేసినప్పటికీ సాంకేతిక కారణాలతో నిలిచిపోయిందన్నారు. ఈ సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని హామీఇచ్చారు. రాబోయే రెండు నెలల్లో ఖబరస్థాన్‌లో అంతర్గత రోడ్లు నిర్మాణాన్ని పూర్తి చేస్తామన్నారు. అలాగే రెండో పట్టణంలో కూడా షాదీ మంజిల్ నిర్మాణం జరిగేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో దర్గా వెల్ఫేర్ కమిటీ అధ్యక్షులు షేక్ రియాజ్ అహ్మద్, గౌరవాధ్యక్షులు ఎస్కే రియాజ్ అహ్మద్, దర్గా ప్రధాన ముజావర్ మగ్దూమ్, ఎండీ. అన్వర్ బాష, సయ్యద్ అబ్దుల్ గఫూర్, ప్రభాకర్, సందాని బాషా, జలీల్, యస్దాని, షాకీర్, షాను, తదితరులు పాల్గొన్నారు.

కోటలో తల్లిపాల వారోత్సవాల ప్రారంభం

విశాలాంధ్ర-కోట : కోటఅంగన్వాడి ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడి కేంద్రాల్లో మంగళవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈసందర్భంగా అంగన్వాడి కేంద్రాల్లో గర్భిణీలు, బాలింతలకు ముర్రుపాలు విశిష్టతను ప్రాజెక్ట్ అధికారిని మునికుమారి,సూపర్వైజర్లు,కార్యకర్తలు అవగాహన కలిగించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముర్రుపాలు పురిటి బిడ్డలకు రోగనిరోధక శక్తిగా పనిచేసి బిడ్డ ఎదుగుదలకు సంపూర్ణంగా పనిచేస్తాయని అవగాహన కల్పించారు.ఈకార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తల పాల్గొన్నారు.

మేతబీడు భూములు మా పంచాయతీకి చెందేలా చూడండి

శ్రీసిటీ యాజమాన్యానికి కొల్లడం గ్రామస్తులు పలువురు వినతి

విశాలాంధ్ర- సత్యవేదు: మా గ్రామానికి సంబంధించిన మేతబీడు,పోరంబోకు భూములు మా పంచాయతీకి చెందేటట్టు చూడాలని సత్యవేడు మండలం కొల్లడం గ్రామస్తుల పలువురు శ్రీసిటీ యాజమాన్యానికి విన్నవించారు.పారిశ్రామికరణలో భాగంగా గ్రామానికి తూర్పున ఉన్న మేత బీడు,పోరంబోకు భూములను ఏపీఐఐసీ ద్వారా ప్రభుత్వం ఐదేళ్ల క్రితమే శ్రీసిటీకి అప్పగించారు. అయితే దీనిపై మంగళవారం గ్రామ పెద్దలు సీనియర్ నాయకులు నిరంజన్ రెడ్డి,ప్రవీణ్‌కుమార్‌రెడ్డి తదితరులు ఆధ్వర్యంలో గ్రామస్తులు పలువురు శ్రీసిటీ స్వాధీనంలో ఉన్న మేతబీడు భూముల్లో ప్రవేశించి దుక్కులు దున్నడానికి సన్నద్ధమయ్యారు.ఈ నేపథ్యంలో సమాచారం అందుకున్న శ్రీసిటీ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ భాను ప్రకాష్ రెడ్డి,శ్రీసిటీ భద్రతాధికారి రమేష్ కుమార్ తదితరులు కొల్లడం సంఘటన స్థలంకు చేరుకున్నారు. అదే సమయంలో శ్రీసిటీ డిఎస్పి జగదీష్ నాయక్,సీఐ భాస్కర్, ఎస్సై ప్రవీణ్ కుమార్ రెడ్డి తమ సిబ్బందితో చేరుకొని సమస్యను ఆరా తీశారు.గ్రామంలో 11,12,32,33 తదితర సర్వే నంబర్లలో దాదాపు 33 ఎకరాలు మేత బీడు,పోరంబోకు భూములు ఉన్నట్టు గ్రామ పెద్ద నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. పశువులు,మేకలు,గొర్రెలు తదితర జీవాల మేత కోసం మేత బీడు భూములు అవసరమన్నారు.అయితే ప్రజాభిప్రాయ శాఖను జరగకనే భూములను శ్రీసిటీకి ఏపీఐఐసీ అప్పగించిన విషయం ఆలస్యంగా తెలిసిందన్నారు.అందువల్ల మేత బీడు భూములను తిరిగి పంచాయతీకి అప్పగించడానికి తగు చర్యలు తీసుకోవడంలో శ్రీసిటీ యాజమాన్యం సానుకూలంగా స్పందించాల న్నారు.అయితే దీనిపై శ్రీసిటీ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ భాను ప్రకాష్ రెడ్డి స్పందిస్తూ శ్రీసిటీ పరిధిలోనే 17 గ్రామాల్లో మేత బీడు,పోరంబోకు భూములను 2017 లో ఏపీఐఐసీ ద్వారా ఎలా తీసుకున్నామో అదేవిధంగా ఇక్కడ కూడా తీసుకు న్నామన్నారు. అప్పుడు కూడా ప్రజాభిప్రాయ సేకరణ ద్వారా ఈ తంతును ఏపీఐఐసీ పూర్తి చేయడం జరిగింది అన్నారు .ఇందుకోసం ప్రభుత్వ నిర్దేశించిన సొమ్మును కూడా అప్పట్లో శ్రీసిటీ ప్రభుత్వానికి చెల్లించింద న్నారు. అయితే ఇప్పుడు మేతబీడు భూముల విషయంపై గ్రామస్తులు లేవనెత్తుతున్న సమస్యను శ్రీసిటీ యాజమాన్య దృష్టికి తీసుకెళ్లి తదుపరి తుది నిర్ణయం మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈక్రమంలో మేత బీడు భూముల్లో పలువురికి పటాలు ఉన్నట్టు గ్రామస్తులు చెప్పారు. పట్టాలు ఉన్నట్లయితే రెండు మూడు రోజుల్లో నకలు కాపీలను అందిస్తే సంబంధిత రెవెన్యూ శాఖ ద్వారా పరిశీలన జరిపి న్యాయం చేస్తామని ఈ సందర్భంగా శ్రీసిటీ ప్రతినిధులు స్పష్టం చేశారు.అంతకుముందు గ్రామస్తులు వందమంది ట్రాక్టర్లతో మేత బీడు భూములు వద్దకు చేరుకొని దుక్కులు దున్నడానికి సమాయత్తమయ్యారు.అయితే ఈ లోపు పోలీసు ఉన్నతాధికారులు,శ్రీసిటీ ప్రతినిధులు అక్కడికి చేరుకొని గ్రామ పెద్దలతో చర్చించడంతో ఆందోళనకు బ్రేక్ పడి చివరకు దీనిపై శ్రీసిటీ ప్రతినిధులకు వినతిపత్రం సమర్పించడంతో కథ సుఖాంతమైంది.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు రవిరెడ్డి,భాస్కర్ రెడ్డి,శ్రీనివాసులు ,మునిస్వామి,కళ్యాణమ్మ,యమున, మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు

విశాలాంధ్ర- తిరుమల కల్చరల్: తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని మంగళవారం విఐపి విరామ సమయంలో పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. ఎమ్మెల్యే వెంకట్ గౌడ్. లేపాక్షి ఎండి బాలసుబ్రమణ్యం. తెలంగాణ ఎమ్మెల్యే హనుమంతరావు. రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ కరికాల వలయన్. ఏపీ పంచాయతీ రాజ్ ఛాంబర్ అధ్యక్షుడు బాబు రాజేంద్రప్రసాద్. మాజీ డీజీపీ ప్రభాకర్ రావు. స్వామివారిని వీఐపీ వరామ సమయంలో దర్శించుకున్నారు. వీరికి ఆలయ అధికారులు దర్శన ఏర్పాట్లుచేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

సొరకాయలపాలెంలో తల్లిపాల వారోత్సవాలు

విశాలాంధ్ర - రామచంద్రాపురం: మండలంలోని సొరకాయల పాలెంలో మంగళవారం తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి కార్యకర్తలు తల్లిపాల ప్రాముఖ్యతను వివరిస్తూ ర్యాలీ చేపట్టారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తల్లిపాలలో వ్యాధి నిరోధకశక్తి మెండుగా ఉంటుందన్నారు. తల్లిపాలను బిడ్డ పుట్టినప్పటినుంచి ఆరు నెలల వరకు తాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

అడుగడుగునా చెవిరెడ్డి లక్ష్మికి ఆత్మీయ స్వాగతం

విశాలాంధ్ర -తిరుపతి రూరల్: జగనన్న ప్రభుత్వం అందించిన ప్రభుత్వ సంక్షేమ పథకాలతో గడపలో సంక్షేమ హారతి లభిస్తోంది. పల్లెల్లో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పొందిన మేలును వివరిస్తూ చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మీ చేపట్టిన గడప గడపకు ఆత్మీయ పలకరింపుకు ఘన స్వాగతం లభించింది. మంగళవారం సప్తగిరి నగర్ పంచాయతీ గిరిప్రసాద్ కాలనీ, వేంకటేశ్వర కాలనీలో పర్యటించారు. గడప గడపలో మహిళలు, వృద్ధులు, పిల్లల పట్ల ఆత్మీయతను చూపిస్తూ ప్రజలతో మమేకమయ్యారు. కరోనా సమయంలో కుటుంబ సభ్యులు దూరం పెట్టినా తన సొంత మనిషిలా ఆదుకున్న ఎమ్మెల్యే చెవిరెడ్డికి రుణపడి ఉన్నామని, ఆయన బిడ్డను వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిపిస్తామని మాట ఇచ్చారు. చంద్రగిరి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి తన తల్లి చెవిరెడ్డి లక్ష్మితో కలసి ప్రతి గడపకు వెళ్లడంతో స్థానిక మహిళలు ప్రత్యేక అభిమానం చూపించారు. వచ్చే ఎన్నికల్లో విజయం వరించాలని నిండు మనస్సుతో ఆశీస్సులు అందించారు. తన బిడ్డ మోహిత్ రెడ్డి పట్ల ఎనలేని ఆదరణ చూపిస్తున్న మహిళలకు చెవిరెడ్డి లక్ష్మీ కృతజ్ఞతలు తెలిపారు. గడప గడపకు వచ్చిన చెవిరెడ్డి లక్ష్మీ, చెవిరెడ్డి మోహిత్ రెడ్డిలకు గుమ్మడికాయలతో దిష్టితీసి తమ అభిమానాన్ని చాటుకున్నారు.

మోహిత్ రెడ్డి కార్యక్రమాన్ని జయప్రదం చేద్దాం : వైకాపా నాయకులు

విశాలాంధ్ర - చంద్రగిరి: బుధవారం చంద్రగిరి మండలం లోని తొండవాడ డివిజన్,చంద్రగిరి డివిజన్, ఐతేపల్లి డివిజన్, ఎ.రంగంపేట డివిజన్,అన్ని ఎమ్మెల్యే కార్యాలయాలకు మన చంద్రగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ,యువ నాయకుడు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి హాజరవు తున్నారని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వైఎస్సార్ పార్టీ మండల నాయకులు ఓ ప్రకట నలో కోరారు. చంద్రగిరి మండలంలోని వై. యస్.ఆర్.సి.పి కుటుంబ సభ్యులందరూ జడ్పిటిసి, ఎంపీపీ, కో-ఆప్షన్ మెంబర్, వైస్ ఎంపీపీ, యం.పి.టి.సి సభ్యులు, సర్పంచులు, మార్కెట్ యార్డ్ చైర్మన్,డైరెక్టర్లు, సింగల్ విండో అధ్యక్షులు మరియు డైరెక్టర్లు, మండల పార్టీ అధ్యక్షులు, డివిజన్ పార్టీ అధ్యక్షులు, మూలస్థానమ్మ గుడి ఛైర్మెన్ మరియు బోర్డు సభ్యులు,చంద్రగిరి ఏరియా హాస్పిటల్ బోర్డు సభ్యులు,ఉప సర్పంచ్,వార్డు మెంబర్లు,స్థానిక ప్రజా ప్రతినిధులు, పంచాయతీ కన్వీనర్లు, సచివాలయం కన్వీనర్లు,గృహసారథులు,పార్టీ నాయకులు,కార్యకర్తలు, సానుభూతి పరులు, మహిళలు అందరూ తప్పక హజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా వారు కోరారు. స్థలం:- తొండవాడ ఎమ్మెల్యే కార్యాలయం (తొండవాడ) సమయం:- ఉదయం 08:30 గంటలకు స్థలం:- చంద్రగిరి ఎమ్మెల్యే కార్యాలయం (చంద్రగిరి) సమయం:- ఉదయం 09:30 గంటలకు స్థలం:- ఐతేపల్లి ఎమ్మెల్యే కార్యాలయం(ఐతేపల్లి) సమయం:- ఉదయం 10:30 గంటలకుస్థలం:- రంగంపేట ఎమ్మెల్యే కార్యాలయం (రంగంపేట) సమయం:- మధ్యాహ్నం 12:00 గంటలకు కార్యక్రమ జరుగుతుందని తెలిపారు.

విద్యార్థులకు విద్యాసామాగ్రి పంపిణీ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి మండలం ఈశ్వరయ్యకాలనీలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మంగళవారం యంగ్ ఎంప్లాయిస్ సోషల్ సర్వీస్ వారి ఆధ్వ ర్యంలో విద్యా సామాగ్రి పంపిణీ చేశారు. ప్రభుత్వ బడుల్లో చదివే పేద విద్యార్థులకు తమవంతు సహకారం అందివ్వాలనే ఆశయంతో ఈ విద్యా సామాగ్రి అందజేసినట్లు ఈ సందర్భంగా సంస్థ సభ్యులు తెలిపారు. తాము ప్రతి యేటా విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ చేస్తున్నామని... భవి ష్యత్తులో కూడా ఈ సేవా కార్యక్రమం కొనసాగిస్తా మన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ట్రెజరర్ నారాయణ, సభ్యులు గోపి, కిరణ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జ్యోతి దేవి, ఉపాధ్యాయుని శిరీష, క్లస్టర్ రిసోర్స్ కోఆర్డినేటర్స్ ప్రదీప్ కుమార్, ధన శంకర్ పాల్గొన్నారు. కాగా ఈ సామా గ్రిని అందజేసినందుకు పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు, ఉపాధ్యాయులు యంగ్ ఎంప్లాయిస్ సోషల్ సర్వీస్ సంస్థ అధ్యక్షులు హేమ్ కుమార్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

వాయులింగేశ్వరుని సేవలో తనికెళ్ల భరణి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తిలో వెలసిన వాయులింగేశ్వరస్వామిని మంగళవారం ప్రముఖ సినీ రచయిత, నటుడు పద్మశ్రీ అవార్డు గ్రహీత తనికెళ్ళ భరణి కుటుంబ సభ్యులతో దర్శించుకున్నారు. ఆలయ అధికారులు వీరికి సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయ స్వామి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వదించారు. అదేవిదంగా ఆలయ ఏఈవో సతీష్ మాలిక్ స్వామి అమ్మదవార్ల శేషవస్త్రంతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అధికారుల నుంచి కనీస గౌరవం దక్కటం లేదు

మండల సర్వసభ్య సమావేశంలో సర్పంచ్‌ల ఆవేదన

విశాలాంధ్ర - వెంకటగిరి : తిరుపతి జిల్లా వెంకటగిరి మండల కార్యాలయంలో ఎంపీపీ తంబీరెడ్డి తనూజ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంలో అధికారుల నుంచి కనీస గౌరవం దక్కటం లేదని సర్పంచ్ల సంఘం నాయకుల అధ్యక్షుడు మస్తాన్ వాపోయాడు అధికారులు పంచాయతీలలో పర్యటించిన పంచాయతిలలో కార్యక్రమాలు నిర్వహించిన సర్పంచ్లకు కనీస గౌరవ మర్యాదలు అందించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు ఉప్పరపల్లి సర్పంచి మాట్లాడుతూ మేము సర్పంచ్ల మా కాదా అని ప్రశ్నించారు మా గ్రామాలలో మాకు కనీస విలువలు ఉండాలంటే లక్షల రూపాయల ఖర్చులు పెట్టి పనులు నిర్వహిస్తున్న చిన్నపాటి విలువలు కూడా మాకు లేకపోవడంపై అర్థం లేదని అసహనం వ్యక్తం చేశారు మా సమస్యలు ఎవరికైనా చెప్పుకున్నామంటే మాకు నాయకులు ఎవరు అని ప్రశ్నించారు సమావేశంలో మాట్లాడుతూ మానసిక ఉద్రిక్తతకి లోనై ఆవేదన వ్యక్తం చేశారు గ్రామాల్లో మాకు దక్కుతున్న విలువలు గౌరవం పై ప్రతిపక్ష పార్టీ వాళ్లు నవ్వుకునే పరిస్థితులు వస్తున్నాయని అన్నారు వైస్ ఎంపీపీ మాట్లాడుతూ సచివాలయాల్లో సర్వేయర్లు వీఆర్వోలు ఎక్కడ అని ప్రశ్నించారు ఓ పెద్దాయనకు ఏళ్ల తరబడి భూ సమస్య మీద నేటికీ తిరుగుతూనే ఉన్నాడని ఆయన గత ప్రతిపక్షక ప్రభుత్వంలోనూ ఇప్పుడు మన అధికార పార్టీ ప్రభుత్వంలోనూ చెప్పులు అరిగేటట్టు తిరుగుతూ ఉన్నాడే గాని ఆయన భూ సమస్య పరిష్కరణకు రాలేదని అన్నారు ప్రతి సచివాలయ పరిధిలో ఎన్నో భూ సమస్యలు పెట్టుకొని రెవిన్యూ అధికారులు అందుబాటులో లేక సచివాలయము మండల రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరగాల్సిన పరిస్థితిలో ఏర్పడుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు భరోసా సురక్ష కార్యక్రమంలో ఎంతమంది లబ్ధిదారులకు ఎంపిక చేయడం జరిగిందని ఎంపీడీవోని ప్రశ్నించారు.

విశాలాంధ్ర అక్షరాక్షరం అభ్యుదయం
విలేకరులు కావలెను
విశాలాంధ్ర తెలుగు జాతీయ దినపత్రికలో చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో
దిగువ తెలిపిన మండలాల్లో పనిచేయుటకు స్థానికంగా ఉన్న అభ్యర్థులు కావలెను.
ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై, తెలుగుభాషపై పరిజ్ఞానం ఉండాలి.
పనిచేయవలసిన మండలాలు :
తిరుపతి సిటీ, దక్కిలి, ఏర్పేడు, తడ, డి.వి.సత్రం, నారాయణవనం,
వడమాలపేట, నగరి, పెనుమూరు, ఎస్.ఆర్.పురం, పూతలపట్టు, తవణంపల్లి,
యాదమరి, చిత్తూరు రూరల్, శాంతిపురం
గమనిక: ఆయా మండలాల్లో స్థానికులై ఉండాలి
సంప్రదించవలసిన నెంబరు: 94909 52134

విశాలాంధ్ర
చిత్తూరు జిల్లా

ఓటర్ల జాబితాను పారదర్శకంగా ఉండాలి: డిఆర్ఓ

విశాలాంధ్ర -చిత్తూరు: ఓటర్ల జాబితాను అత్యంత పారదర్శకంగా తయారు చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి రాజశేఖర్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం రెవెన్యూ శాఖకు అత్యంత కీలకమైన బాధ్యతలు ఇవ్వడం జరిగిందని ఏ స్థాయిలోనూ నిర్లక్ష్యం తగదని పేర్కొన్నారు. మంగళవారం ఆర్డీవోలు, తహశీల్దార్ లు, ఎన్నికల విధులు నిర్వహిస్తున్న అధికారులు, రి సర్వే కార్యక్రమం నిర్వహిస్తున్న అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమం చిత్తూరు కలెక్టర్ కార్యాలయం నుంచి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఎల్ఓ లు ఇంటింటికి వెళ్లి తప్పనిసరిగా ఓటర్ల నమోదు లేదా తీసివేతలు , మార్పులు చేర్పులు కార్యక్రమం బాధ్యతాయుతంగా చేర్పట్టాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఫిర్యాదులు లేకుండా చూడాలని అన్నారు.కోర్టు తీర్పులకు సంబంధించి ఎ టువంటి నిర్లక్ష్యం తగదు అని ఆదేశాలను తప్పనిసరిగా పాటించాలని, అదేవిధంగా పిటిషన్ వేయాల్సి ఉంటే సకాలంలో వేసి ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో పలు మండలాలలో పెండింగ్ లో ఉన్న కేసులను సంబంధించి తహశీల్దార్ లను అడిగి తెలుసుకున్నారు. అసైన్మెంట్ పట్టాలకు సంబంధించి జిల్లాలో గుర్తించిన భూములకు సంబంధించి అన్ని రికార్డులు నిర్వహణ పూర్తి చేయాలని, సుమారు 1100 ఎకరాలకు సంబంధించి లబ్ధిదారులకు ఇచ్చే విధంగా చేయాలని అన్నారు. 22 ఏ కింద వచ్చిన సమస్యలను సకాలంలో పరిష్కరించి ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు. వన్ టైం కన్వర్షన్ కు సంబంధించి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించాలని అన్నారు. రెగ్యులరైజేషన్ ఆఫ్ అన్ అబ్జెక్షనబుల్ కు సంబంధించి వచ్చిన క్లైమ్ లను పరిష్కరించాలని అన్నారు. సాదా బైమా కార్యక్రమం నిర్వహించి సమస్యలు పరిష్కరించాలని, స్పందన కార్యక్రమం ద్వారా వచ్చిన దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి తగిన పరిష్కారం చూపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏ డి. గౌస్ భాషా, ఎస్ డి సి లు పర్వీన్, చంద్రశేఖర నాయుడు, తహశీల్దార్ శ్యాం ప్రసాద్ రెడ్డి, కలెక్టరేట్ సెక్షన్ అధికారులుపద్మజ,బ్యాల మురళి వాసుదేవన్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం : డాక్టర్ థామస్

విశాలాంధ్ర - కార్వేటినగరం : మాజీ ముఖ్యమంత్రి జాతీయ టిడిపి అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని జీడి నెల్లూరు టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ వి ఎం థామస్ అన్నారు. మంగళవారం శ్రీరంగరాజపురం మండలం కీరసముద్ర గ్రామంలో మండల పార్టీ అధ్యక్షులు గంధమనేని జయశంకర్ నాయుడు ఆధ్వర్యంలో మహా శక్తి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో పరిశ్రమలు నిరుద్యోగులకు ఉద్యోగాలు రావాలన్న, అవినీతి లేకుండా ఉండాలంటే మరలా ప్రజలంతా చంద్రబాబు నాయుడుని సీఎంగా ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. వైసీపీ ప్రభుత్వంలో అంత అవినీతి అక్రమ కేసులు అభివృద్ధి ఏమి జరగలేదని ఆరోపించారు. నాలుగు సంవత్సరాల నాలుగు నెలలు పూర్తి కావస్తున్న ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ కోసం ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించలేదని విమర్శించారు. క్షీరసముద్రం గ్రామంలో మహిళలు అందరూ ఘన స్వాగతం పలికారు. మహిళలతో కలిసి డాక్టర్ థామస్ డాన్స్ వేయడంతో కార్యకర్తల్లో ఆనందం ఉప్పొంగింది. చిత్తూరు జిల్లా పార్లమెంట్ అధ్యక్షురాలు అరుణ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం లో ఆర్టీసీ చార్జీలు విద్యుత్ చార్జీలు పెంచిన ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పొన్న దామోదరం, జీడి నెల్లూరు ఎస్సీ సెల్ అధ్యక్షుడు గుండయ్య, నాయకులు రాజశేఖర్ నాయుడు, హేమాద్రి యాదవ్, నిరంజన్ రెడ్డి, రామిరెడ్డి, బాబు నాయుడు, కుప్పయ్య, క్లస్టర్ ఇంచార్జిలు బూత్ కమిటీ కన్వీనర్లు, టిడిపి కుటుంబ సభ్యులు తదితరులు పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

వైద్యాధికారులు రోగులకు అందుబాటులో ఉండాలి:డీసీహెచ్ఎస్

విశాలాంధ్ర - కార్వేటినగరం: వైద్యాధికారులు నిత్యం రోగులకు అందుబాటులో ఉండాలని డీసీహెచ్ఎస్ఎ(జిల్లా కోఆర్డినేటర్ ఆఫ్ హాస్పటల్స్ సర్వీసస్ అధికారి) డీసీకే నాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సీహెచ్సీని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీసీహెచ్ఎస్ మాట్లాడుతూ ఆస్పత్రి ఆవరణాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మెడిసిన్ నిల్వల వివరాలను ఎప్పటికప్పుడు రికార్డులో నమోదు చేయాలని ఆదేశించారు.ముఖ్యంగా పాము, కుక్క కాటుకు సంబంధిచిన వ్యాక్సిన్లు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. రోగుల పట్ల స్నేహభావంతో వైద్యం అందించాలని, బోర్డులో సామాజిక ఆరోగ్య కేంద్రం మాత్రమే ఉండాలని పక్కన ఉన్న ప్రాథమిక ఆరోగ్యకేంద్రం(పీహెచ్సీ) తొలగించాలని సీహెచ్సీవ్ సూపరింటెండెంట్ డాక్టర్ బాగ్యలక్ష్మిని ఆదేశించారు. అదే విధంగా నేటి నుంచి వైద్యాధికారులు రాత్రి పూట కూడా విధుల్లో ఉండాలని, ఏలాంటి ఫిర్యాదులు వచ్చిన వెంటనే నయిందిత సిబ్బందిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. హాజరు పట్టికలో పీ బదులుగా పూర్తి 'సంతకం చేయాలని సూచించారు. ఈ క్రమంలోభాగంగా పలువురు వైద్యాధికారులు మాట్లాడుతూ రాత్రుల్లో విధులు నిర్వహించడానికి సరైన వసతులు లేవని, పాముల బెడద ఉందని డీసీహెచ్ఎస్ దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం ఆస్పత్రిలోని ప్రతి విభాగాన్ని సందర్శించారు. సిబ్బంది విధి నిర్వాహణలో సమయ పాలన తప్పనిసరిగా పాటించాలని సూచించారు. అలాగే ఆస్పత్రి ఆవరణంలో నిర్మాణం చేపడుతున్న 50 పడకల ఆస్పత్రి నిర్మాణం పనులను పరిశీలించారు. ఎంపీపీ లతబాలాజీ,వైదాధికారులు డాక్టర్ మురళీ, డాక్టర్ మీనాక్షి, డాక్టర్ స్మృతిభాగ్యం, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

విశాలాంధ్ర -చిత్తూరు: ఆంధ్రప్రదేశ్ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ ఏఐటియుసి అనుబంధ యూనియన్ చిత్తూరు బ్రాంచ్ సమావేశం జయచంద్ర అధ్యక్షతన జరిగింది సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏ పీ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూతోట ప్రకాష్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న శానిటేషన్ సెక్యూరిటీ సూపర్వైజర్లకు ప్రభుత్వ జి . ఓ 549 ప్రకారం కొన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో వేతనాలు పెంచి ఇస్తుంటే చిత్తూరు జిల్లా కేంద్రమైన చిత్తూరు ప్రభుత్వ అపోలో ఆసుపత్రిలో పనిచేస్తున్న శానిటేషన్, సెక్యూరిటీ ,సూపర్వైజర్లకు జీవో ప్రకారం చెల్లించకపోవడం చాలా అన్యాయం అన్నారు. ప్రతి కార్మికున్నికి ప్రావిడెంట్ ఫండ్, ఈఎస్ఐ ,గుర్తింపు కార్డు, మంజూరు చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని చిత్తూరులోని జిల్లా అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ అధికారి కి వినతి పత్రం సమర్పించారు. అనంతరం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలో కార్మికుల సమావేశం జరిగింది అనంతరం చిత్తూరు జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రభుత్వాసుపత్రిలో పనిచేస్తున్నటువంటి సెక్యూరిటీ సూపర్వైజర్లకు వేతనాలతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రి పరిపాలన అధికారి ద్వారా డిసిహెచ్ఎస్ కు వినతి పత్రం సమర్పించారు ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్. నాగరాజు, ఏ.పీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు వెంకటేష్ , రాష్ట్ర సమితి సభ్యులు దాసరి చంద్ర, సత్యమూర్తి, రమాదేవి, రఘు, లతా, దామోదర్ రెడ్డి, మణికంఠ,రవి రెడ్డి, రాజా రామ్, సుబ్రహ్మణ్యం, మునిరత్నం, విక్టోరియా అమ్ములు సుబ్బమ్మ, రంజిత, తదితరులు పాల్గొన్నారు.

నారా చంద్రబాబునాయుడు పర్యటనను విజయవంతం చేయండి

విశాలాంధ్ర - పుంగనూరు: పట్టణంలోని టిడిపి కార్యాలయం నందు మంగళవారం రోజున నియోజకవర్గ ఇన్చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయలసీమ జిల్లాల్లో రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నత్త నడకన సాగుతున్న ప్రాజెక్టుల పరిశీలన కొరకు మన టిడిపి జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రివర్యులునారా చంద్రబాబు నాయుడు ఈనెల నాలుగో తేదీన మదనపల్లి నుండి రోడ్డు మార్గాన పుంగనూరుకు రావడం జరుగుతుందని అలాగే మన ప్రాంతంలో రోడ్ షో కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు. నియోజకవర్గ పరిధిలో ఉన్న టిడిపి నాయకులు కార్యకర్తలు ఆయన అభిమానులు స్వచ్ఛందంగా ప్రజలు తరలివచ్చి రోడ్ షో ను విజయవంతం చేయాలని కోరుతున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిసి కార్యనిర్వా కార్యదర్శి శ్రీకాంత్ రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షులు ఆసురి బాలాజీ మైనార్టీ ముఖ్య నేత సయ్యద్ సుహేల్ భాష సీపీ రెడ్డి పోలీస్ గిరి రామయ్య మాధవరెడ్డి ప్రసాద్ స్వామి చంద్ర ప్రసాద్ కేసు మూర్తి గాజుల రమణ మధుసూదన్ గుప్తా సద్దాం భాష తదితరులు పాల్గొన్నారు.

పెద్దిరెడ్డి రూ. 35 వేల కోట్ల కుంభకోణం - నాలుగేళ్లలో భారీగా అక్రమార్జన చేశారు

భూములు, ప్రాజెక్టులు.. అన్నిటా ఆర్థిక నేరాలు - ఈడీ, సీబీఐతో సమగ్ర దర్యాప్తు చేయించండి

కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షాని కోరిన బీసీవై పార్టీ అధినేత బి.రామచంద్ర యాదవ్

విశాలాంధ్ర - పుంగనూరు: భారత చైతన్య యువజన పార్టీ అధినేత బి.రామచంద్ర యాదవ్ మంగళవారం రోజున ఢిల్లీలోని కేంద్ర హోం శాఖ కార్యాలయంలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ను కలిసి రాష్ట్ర మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అవినీతి పై విచారణ జరపాలని ఫిర్యాదు చేయడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవినీతిని కక్కించి, పేదలకు పంచడమే "భారత చైతన్య యువజన పార్టీ" లక్ష్యమని పేర్కొన్నారు.సూట్ కేసు కంపెనీలు.. భూ కబ్జాలు బినామీ పేరిట ఆస్తులు కొట్టియ్యడం ప్రాజెక్టులు కమీషన్లు.., ఖాతాలను తారుమారు చేయడం.. లిక్కర్ స్కాములు.. ఇలా అన్నిరకాల ఆర్థిక నేరాల్లో ఆరితేరిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఈ నాలుగేళ్లలో రూ. 35 వేల కోట్ల అక్రమార్జన చేశారని "భారత చైతన్య యువజన పార్టీ" అధినేత బోడె రామచంద్ర యాదవ్ పేర్కొన్నారు.. ఆయన అక్రమార్జన వ్యవహారాలపై కేంద్ర ఆర్థిక నేరాల దర్యాప్తు సంస్థలతో సమగ్రంగా దర్యాప్తు చేయించాలని ఆయన కోరడం జరిగింది అన్నారు. ఈ మేరకు మంగళవారం ఢిల్లీలో కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షాని కలిసి ఫిర్యాదు చేశారు. పెద్దిరెడ్డి అక్రమాలు అన్ని అంశాలను విడివిడిగా పేర్కొంటూ, సమగ్రంగా వివరిస్తూ, ప్రాథమిక ఆధారాలతో అమిత్ షాకు నివేదించారు.. రూ. 35 వేల కోట్లు.. ప్రాథమికల లెక్కలు! "పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డికి బంధువులు, కుటుంబ సభ్యులు మొత్తం 17 మంది డైరెక్టర్ల పేరిట మొత్తం 61 కంపెనీలు ఉన్నాయి. ఇవన్నీ మరో 50 కంపెనీలతో లింక్ ఉన్నాయి.. ఇవన్నీ షెల్ కంపెనీలే. కేవలం అక్రమార్జన కోసం సృష్టించినవే.. వీటి ద్వారానే ఈ ఈ నాలుగు ఏళ్లలో రూ. 35 వేల కోట్లు మేరకు దోచుకున్నారు.. 2019 మార్చి నాటికి రూ. 11 కోట్లు లావాదేవీలు ఉన్న ఓ కంపెనీ.. 2022 మార్చి నాటికి రూ. 769 కోట్లు లావాదేవీలకు చేరింది.. అంటే దాదాపు ఈ మూడేళ్లలో 67% పెరుగుదల.. ఇది కేవలం ఒక్క కంపెనీలో మాత్రమే జరిగిన బాగోతం.. ఈ లెక్కన మరో 60 కంపెనీల్లో, వాటి అనుబంధ షెల్ కంపెనీల్లో జరిగిన బాగోతాలు బయటపడితే రూ. 35 వేల కోట్లకు పైగానే ఉంటాయి.. వీటితో పాటూ ఈ కంపెనీలకు సంబంధించి కోర్టు ధిక్కారం, చెక్ బౌన్సుతో సహా మొత్తం 165 కోర్టు కేసులు ఉన్నాయని.. ఈ కంపెనీల పేరిట వందల ఎకరాల భూములు దోచుకున్నారని, బినామీల పేరిట స్వాహా చేశారని పేర్కొన్నారు.. పైన పేర్కొన్న మార్గాల ద్వారానే కాకుండా ఎర్రచందనం స్మగ్లింగ్, లిక్కర్ స్కాములు, అక్రమ మార్గాల్లో కాంట్రాక్టులు పొందడం, నిబంధనలు పాటించకపోవడం, ప్రజాధనాన్ని, దేశ సంపదను, ఖనిజ సంపదను అక్రమంగా దోచుకోవడం ద్వారా రూ. 35 వేల కోట్లకు పైగా కొల్లగొట్టారు. వీటన్నిటిపైనా కేంద్ర దర్యాప్తు సంస్థలతో సమగ్రంగా దర్యాప్తు చేయించాలని రామచంద్ర యాదవ్ కోరారు. ఎన్నికల్లో పోటీ చేయకుండా న్యాయపోరాటం చేస్తామన్నారు. నాలుగేళ్ల అధికారంలోనే ఇంతగా దోచుకున్న పెద్దిరెడ్డి ఎన్నికల్లో మంత్రిగా, ఎమ్మెల్యేగా కొనసాగడానికి, మళ్ళీ పోటీ చేయడానికి కూడా అనర్హుడని రామచంద్ర యాదవ్ పేర్కొన్నారు. 2019 ఎన్నికల నాటి అఫడవిట్ లో అతని విదేశీ కంపెనీలు, ఆర్థిక లావాదేవీలకు ఇప్పుడు అతని షెల్ కంపెనీల వ్యవహారాలు, బినామీ బాగోతాలకు.. ఆర్థిక వ్యవహారాలకు ఏ మాత్రం పొంతన లేదని. ఈ మొత్తం అక్రమాలపై ఎన్నికల కమీషన్ కి ఫిర్యాదు చేసి అతన్ని అనర్హుడిగా ప్రకటించేలా, భవిష్యత్తులో మళ్ళీ పోటీ చేయడానికి వీలు లేకుండా ఉండేందుకు న్యాయ పోరాటం చేస్తామన్నారు. "ఇంతటి అవినీతిలో పరుడుని మంత్రివర్గంలో కొనసాగించడానికి సీఎం జగన్ సిగ్గుపడాలి. అయినా ఒక్క మంత్రే ఇంత భారీగా అవినీతి చేస్తే ఇంకా ఈ ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు.. ఈ ముఖ్యమంత్రి గారూ ఎంతగా దోచుకున్నారో అని రామచంద్ర యాదవ్ దుయ్యబట్టారు.. సీఎం జగన్ కు ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా పెద్దిరెడ్డిని వెంటనే మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అవినీతి పరులు మెక్కిందంతా కక్కించి రాష్ట్రంలోని పేదలకు పంచుతామని అదే తమ పార్టీ లక్ష్యమని పేర్కొన్నారు.

తిరుపతి రహదారి నిర్మాణానికి రైతుల సహకరించాలి:జెసి

విశాలాంధ్ర -చిత్తూరు: తిరుపతి చిత్తూరు జాతీయ రహదారి నిర్మాణానికి రైతులు సహకరించాలని , ప్రభుత్వాలు ప్రజల అవసరాల మేరకు వివిధ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, ఆ కార్యక్రమాల అమలు కోసం భూ సేకరణ చేయడం అధికారుల బాధ్యతని, ఏవైనా సమస్యలు ఉంటే ప్రభుత్వానికి నివేదిస్తామని జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు తెలిపారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తిరుపతి హైవే కి సంబంధించి చంద్రగిరి మండలం, పనభాకం గ్రామానికి సంబంధించిన రైతులు, ప్రజలతో జాయింట్ కలెక్టర్ చర్చించారు.ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ ఆరు లైన్ల రహదారికి సంబంధించి భూసేకరణ దాదాపుగా పూర్తి అయిందని, పనభాకం వద్ద మాత్రమే పెండింగ్ లో ఉందని ప్రభుత్వం నిర్ణయించిన మేరకు పరిహారం తీసుకోవడం జరిగిందని ఇంకా ఏవైనా సమస్యలు ఉంటే చెప్పిన యెడల ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ అనుమతి వచ్చిన వెంటనే పరిహారం చెల్లించడం జరుగుతుందని తెలిపారు. సాధారణంగా భూమిని కోల్పోతున్నప్పుడు అందరూ ఇబ్బంది పడతారని అయితే అభివృద్ధి, పరిశ్రమలు రావడం జరుగుతుందని అందుకు అందరూ సహకరించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ పలువురు నుంచి వ్యవసాయ భూములు ఇతర ఆవాస ప్రాంతాలను కోల్పోతున్న వారి నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పలువురు రెవెన్యూ అధికారులు రైతులు పాల్గొన్నారు.

డాక్టరేట్ ప్రధానం

విశాలాంధ్ర-పలమనేరు : మదర్ తెరిసా ఇంజనీరింగ్ కళాశాలలో ఈసీజీ విభాగం హెచ్ ఓ డి గా పనిచేస్తున్న ఎల్ రామ్మూర్తికి కర్నూల్ లోని రాయలసీమ యూనివర్సిటీ డాక్టరేట్ డిగ్రీ ని (పి జి డి) ప్రధానం చేస్తున్నట్లు ప్రకటించిందని కళాశాల కరస్పాండెంట్ ఎం రవీంద్రబాబు తెలిపారు. రామ్మూర్తి ఎస్ వి యూనివర్సిటీ ఈసీజీ విభాగంలోని ప్రొఫెసర్ వి వరదరాజన్ పర్యవేక్షణలో యాన్ ఎఫిషియెంట్, అల్గోరిథం, ఫర్ యు లార్మీ ఎడ్యుకేట్ ఆఫ్ ఇమేజెస్ కార్పాలాయిడ్ బై ఇంపల్స్ నాయిస్ పరిశోధన చేసి రాయలసీమ యూనివర్సిటీ కి సమర్పించిన నివేదిక ఆధారంగా ఈ డిగ్రీని బహుకరించినట్లు తెలిపారు. డాక్టరేట్ డిగ్రీ ని సాధించిన రామ్మూర్తిని కళాశాల కరస్పాండెంట్ రవీంద్రబాబు, చైర్మన్ ఎంఆర్ సునీల్, అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ రాజేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీకాంత్ రెడ్డి, అధ్యాపకులు అభినందించారు.

పార్టీ బలోపేతానికి శాయశక్తుల కృషి చేస్తాం

విశాలాంధ్ర - పాలసముద్రం : నా జీవితాంతం పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి శివ ప్రకాష్ రాజు అన్నారు కొన్ని రోజుల క్రితం వైసీపీలో నుంచి తిరుమలరాజుపురం గ్రామంలో నుంచి కొందరు వైసిపి కార్యకర్తలు టిడిపిలో చేరారు మంగళవారం నాడు శివ ప్రకాష్ రాజు గ్రామంలోకి వెళ్లి వారితో మాట్లాడి ఇన్నాళ్లు కలిసి ఉన్నాం కలిసి పని చేసాం ఇక కూడా మనమందరం కలిసి పనిచేయాలని మీకు ఏమైనా ఇబ్బందులు ఉంటే కలిసి కూర్చొని పరిష్కరించుకుందామని వారిని ఒప్పించి తిరిగి వైసిపి కండువలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేమందరం పార్టీ కోసం కలిసి పనిచేసి రాబోయే ఎన్నికల్లో కూడా నారాయణస్వామిని గెలిపించుకొని జగనన్నను ముఖ్యమంత్రి చేసుకుంటామని పార్టీ కోసం అహర్నిశలు కష్టపడడానికి తాను సిద్ధంగా ఉన్నానన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సమగ్రంగా ఓటర్ల జాబితా పరిశీలన

విశాలాంధ్ర-పులిచెర్ల-కల్లూరు: పులిచెర్ల మండలం ఎర్రపాపి రెడ్డి పల్లె పంచాయతీ పరిధిలో ఓటర్ల జాబితాను సమగ్రంగా పరిశీలిస్తున్నట్లు రాజంపేట పార్లమెంట్ బిసి సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి గూకంటి నాగరాజు తెలిపారు. పంచాయతీ పరిధిలో మంగళవారం బి ఎల్ ఓ లతో కలిసి ఓటర్ల నమోదు వివరా లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ల నమో దులో పార్టీ నాయకత్వం ఆదేశం మేరకు పరిశీలిస్తున్నామని అన్నారు.

అర్హులైన వారికి ఇంటి స్థలాలు ఇప్పించండి

విశాలాంధ్ర - చిత్తూరు: అర్హులైన వారికి ఇంటి స్థలాలు ఇప్పించాలని కోరుతూ వైయస్సార్సీపి జిల్లా బీసీ నాయకుడు సురేంద్ర తాసిల్దార్ కు బంగారుపాళ్యం మండల కార్యాలయంలో వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తగ్గు వారి పల్లె గ్రామపంచాయతీ పరిధిలో అనేకమంది నిరుపేదలు ఉన్నట్లు తెలిపారు .వివిధ రకాల కుల వృత్తులలో జీవనం సాగిస్తున్నట్లు పలువురికి ఇంటి అద్దెను కట్టగలిగే స్తోమత కూడా లేదని వివరించారు .ఇదే అంశంపై పూతలపట్టు ఎమ్మెల్యే ఎమ్మెస్ బాబు కు సైతం విన్నవించుకున్నట్లు తెలిపారు .ఎమ్మెల్యే సహకారంతో ప్రభుత్వం స్థలాన్ని గుర్తించి లేనిపక్షంలో కొనుగోలు చేసి అయినా అర్హులైన ప్రజలకు ఇంటి స్థలాలతో పాటు ఇళ్లను మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీకి చెందిన ఎంపీటీసీలు, సర్పంచ్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

21, 22 వార్డుల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం

విశాలాంధ్ర-పలమనేరు: స్థానిక మున్సిపాలిటీకి సంబంధించిన 21,22 వ వార్డులో ఎమ్మెల్యే వెంకటేగౌడ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా 490 గృహాలను సందర్శించి సంక్షేమ బుక్లెట్లను అందివ్వడం జరిగింది. అవార్డుల్లో ప్రజలకునవరత్నాల అమలుతో నిరుపేదల జీవితాలు మెరుగుపడ్డాయి. అమలవుతున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ గత మూడేళ్లలో గ్రామంలో ఏ మేరకు అభివృద్ధి జరిగిందో తెలుపుతూ సీఎం వైఎస్ జగనన్న ప్రవేశ పెట్టిన నవరత్నాల సంక్షేమ ఫలాలు ప్రజలకు తెలియజేయడం జరిగింది. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ అయ్యే విధానం కేంద్రాన్ని సైతం ఆలోచనలో పడేసింది.అర్హత ఉండి ఎవరికైన సంక్షేమ ఫలాలు అందకపోతే తెలియచేయాలని కోరారు.అనంతరం ఎమ్మెల్యే విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వాడి వేడిగా మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డిపై విమర్శలు ఏక్కుపెట్టారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ హేమంత్ కుమార్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ పవిత్ర మురళీకృష్ణ, టౌన్ కన్వీనర్ ఎస్ కే ఎస్ జాఫర్,గంగమ్మ గుడి చైర్మన్ నరేష్, వైస్ చైర్మన్ చాన్మా కమల్,కౌన్సిలర్లు కోదండ రామయ్య,ముజ్జు,వీరభద్ర, హేమంత్,రమేష్ రెడ్డి,బిఆర్సి కుమార్,హైదర్,రవి రహీం ఖాన్,ప్రసాద్ రెడ్డి,శ్రీనివాసులు, సుబ్రహ్మణ్యం, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు పర్యటనను అడ్డుకుంటాం :వైసిపి

విశాలాంధ్ర - పుంగనూరు: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం నందు వైసిపి ముఖ్య నేతలు రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి జానపద కళల చైర్మన్ కొండవీటి నాగభూషణం అభివృద్ధి కమిటీ చైర్మన్ వెంకట్ రెడ్డి యాదవ్ మున్సిపల్ చైర్మన్ హలీం భాష ఎంపీపీ భాస్కర్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ అమర్నాథ్ రెడ్డి జెడ్పిటిసి జాన ప్రసన్న చంద్ర రెడ్డి యాదవ్ జిల్లా వక్ బోర్డు చైర్మన్ ఎండి అమ్ము మాజీ మార్కెట్ చైర్మన్ నాగరాజు రెడ్డి కౌన్సిలర్ నరసింహులు మంగళవారం రోజున మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు రాయలసీమ ప్రాంతాల్లో ఉన్న ప్రాజెక్టుల పరిశీలనాల్లో భాగంగా పుంగనూరు ప్రాంతానికి కూడా వస్తున్నట్లు మాకు సమాచారం రావడం జరిగిందన్నారు. ప్రాజెక్టులపై వేసిన కేసులు విత్ డ్రా చేసుకున్న తర్వాతే పుంగనూరు ప్రాంతానికి ఆయన రావాలని తెలుపుతున్నామన్నారు. పూర్తి స్థాయిలో సాగునీరు తాగునీరు ప్రజలకు అందించడం కోసం ప్రాజెక్టు కడుతుంటే వాటిపై విషం కమ్మడానికి వస్తున్న నారా చంద్రబాబు నాయుడు ఎట్టి పరిస్థితుల్లో పొంగునూరుకు రానిచ్చే ప్రసక్తే లేదన్నారు.

గృహాలు తనిఖీ హౌసింగ్ డిఈ

విశాలాంధ్ర - చిత్తూరు : చౌడేపల్లి మండలంలోని జగనన్న గృహాల తనిఖీలో భాగంగా మంగళవారం మండలంలో జగనన్న గృహాల లబ్ధిదారులను పెండింగ్ బిల్లులు మంజూరైన గృహాలు కట్టకన్నా ఉన్న వారి నీ తొందరగా గృహాలను పూర్తి చేసుకోవాలని సకాలంలో బిల్లులు అందించడంలో ముందు ఉంటామని లబ్ధిదారులకు తెలియజేశారు అభివృద్ధి కార్యక్రమాల్లో మొట్టమొదటిగా జగనన్న గృహాలు అతివేగంగా జిల్లాలోనే జరుగుతున్నాయని అందరూ సకాలంలో పూర్తి చేసుకోవాలని ఆయన తెలిపారు మండలంలో హౌసింగ్ ఏఈ మనీ భూపతి మండలంలో ప్రతి గ్రామం తిరుగుతూ లబ్ధిదారులను కలసి తొందరగా పూర్తి చేసుకోవాలని ఆయన తెలిపారు.

సుబ్రమణ్య స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - కార్వేటినగరం : కార్వేటినగరం స్కంద పుష్కరిణి సమీపం కుమారగిరి కొండపై వెలసి ఉన్న శ్రీవల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో మంగళవారం ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పుష్పాలతో అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. వివిధ గ్రామాల నుంచి భక్తులు కవిళ్ళు ఎత్తి ముక్కులు తీర్చుకున్నారు. భక్తులకు తీర్థప్రసాదరణం పంపిణీ చేశారు. ఆడికృతుకకు జోరుగా పనులు జరుగుతున్నాయని ఆలయ కమిటీ చైర్మన్ కేశవరెడ్డి పేర్కొన్నారు. భక్తులకు అని సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలియజేశారు.

సిఐ మధుసూదన్ రెడ్డి బదిలీ

విశాలాంధ్ర - చౌడేపల్లి : పుంగనూరు రూరల్ సిఐ మధుసూదన్ రెడ్డి బదిలీపై రైల్వే కోడూరు కు వెళ్లారు. ఈ సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్లో సిఐ వీడ్కోలు సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథి రాష్ట్ర వైకాపా కార్యదర్శి పెద్దిరెడ్డి మాట్లాడుతూ సీఐ మధుసూదన్ రెడ్డి విధి నిర్వహణలో అందరి మన్ననలు పొంది శాంతిభద్రతల పరిరక్షణలో తనదైన ముద్ర వేశారన్నారు. అనంతరం సిఐ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ పోలీసులు విధి నిర్వహణలో ప్రజలతో స్నేహంగా మెలగాలని అన్నారు. ఆరోగ్యం కోసం శారీరిక వ్యాయామం కచ్చితంగా అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి దామోదర్ రాజు, ఎంపీపీ గాజుల రామమూర్తి, పుంగనూరు నాయకులు వెంకటరెడ్డి యాదవ్, ఎంపీపీ అక్కిసాని భాస్కర్ రెడ్డి, నాగరాజు రెడ్డి, మాజీ జెడ్పిటిసి రుక్మిణమ్మ, రెడ్డి ప్రకాష్, మిద్దింటి శంకరనారాయణ, రవి చంద్రారెడ్డి వైస్ ఎంపీపీ సుధాకర్ రెడ్డి చౌడేపల్లి ఎస్సై రవికుమార్ సోమల సదుం పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల్లో పౌర్ణమి పూజలు

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు: పులిచెర్ల మండలం చల్లా వారిపల్లె శ్రీ ఆంజనేయస్వామి ఆలయం, దేవళంపేట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో మంగళవారం అధిక శ్రావణమాసం పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. ఆంజనేయ స్వామి ఆలయంలో స్వామివారిని తమలపాకులతో పూజలు చేసి నైవేద్యం సమర్పించారు. లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించి అర్చనలు పూజలు జరిపి నైవేద్యం సమర్పించారు ఆయా ఆలయాల్లో ప్రధాన అర్చకులు వాసు స్వామి, అనంత కుమార్ ఆచార్యులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు.

నక్కపల్లి పాఠశాలను సందర్శించిన ఎంఈఓ

విశాలాంధ్ర -పలమనేరు : రూరల్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నక్కపల్లి ప్రైమరీ మరియు మొరం ప్రైమరీ పాఠశాలలను ఎంఈఓ లీలారాణి, బాల సుందరం సందర్శించడం జరిగింది. మంగళవారం నుండి ఆగస్టు 4వ తేదీ వరకు ఫార్మాటివ్, అసెస్మెంట్ 1 నుండి 5 తరగతి లకు ఉదయం తెలుగు మధ్యాహ్నం గణితం2-8-23 వ తేదీ ఉదయం ఇంగ్లీష్ మధ్యాహ్నం ఈవీఎస్ పరీక్ష సి బి ఏ ప్రకారం మండలంలోని ప్రాథమిక పాఠశాలల యందు జరుగును. ఉన్నత పాఠశాలలో షెడ్యూల్ ప్రకారం రోజుకు రెండు సబ్జెక్టులు చొప్పున ఆగస్టు 1వ తేదీ నుండి 4వ తేదీ వరకు పరీక్షలు నిర్వహించబడును. మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రాథమిక ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలలో ప్రైవేటు పాఠశాల యందు షెడ్యూల్ ప్రకారం పరీక్షలు సజావుగా జరగాలని సూచించారు.

ముగిసిన మాజి మంత్రి పర్యటన

విశాలాంధ్ర - వి. కోట... మండలంలో గత ఐదు రోజులుగా మాజీ మంత్రి ఎన్. అమర్నాథరెడ్డి నిర్వహించిన ఇంటింట తెలుగుదేశం పార్టీ కార్యక్రమం మంగళవారం తో ముగిసింది. ఓగు పంచాయతీ పరిధిలోని ఆల్వార్ పల్లి, ఓగు, దేవరాజపురం, ,మట్టిగుట్టపల్లి, ముదరందొడ్డి పంచాయతీ ఏడుచుట్లకోట గ్రామాలలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా మాజీ మంత్రి అమరనాథ రెడ్డి ఇంటింటికీ పర్యటించి మినీ మేనిఫెస్టో ను అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ గ్రామాన ఆయనకు ప్రజలు బ్రహ్మరథం పెట్టారు. ప్రజలబాధలను సమస్యలను తెలుసుకుంటూ, వారికి భరోసా కల్పిస్తూ పర్యటనను కొనసాగించారు. ఈ కార్యక్రమాల్లో పలువురు అధికార పార్టీకి చెందిన నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరారు.. ఆల్వార్ పల్లికి చెందిన ఎస్.రాజప్ప, నారాయణరెడ్డి, రవి తమ అనుచరులతో కలసి టిడిపిలో చేరారు. అదేవిధంగా ఏడుచుట్ల కోటకు చెందిన శంకరప్ప గౌడు, రమేష్, వెంకటేష్, నరేష్, ఉమాపతి,అనిల్, తదితరులు మాజీ మంత్రి సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలను కప్పి ఆయన సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమాలలో ఏఎం ఏఎంసీ మాజీ చైర్మన్ రామచంద్ర నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు రంగనాథ్, ప్రధాన కార్యదర్శి ఈశ్వర్ గౌడ్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ రాంబాబు, తెలుగు యువత నాయకులు ధీరజ్,నాయకులు హరి, లక్ష్మణ్, శివ, శంకర్ రెడ్డి,శంకర్ కృష్ణ, రెడ్డెప్ప తదితరులు పాల్గొన్నారు.

వైయస్సార్ పింఛన్ కానుక పంపిణీ

విశాలాంధ్ర - సోమల : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి సూచనల మేరకు సోమల మండల పరిధిలో నెలవారి పింఛన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా వైయస్సార్ పెన్షన్ కానుక ను పూర్తి స్థాయిలో లబ్ధిదారులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో సోమల పరిధిలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంగం అధ్యక్షుడు డాక్టర్ వెంకటేశ్వరరావు, సోమల -1 సచివాలయ కన్వీనర్ ఐలా సూరి, వైఎస్ఆర్సిపి నాయకులు చక్రపాణి, ఆటో ముని రాజ, గృహసారథులు భాను ప్రకాష్, నటరాజ, చంద్ర వాలంటరీలు గౌరీ, శశికళ, పర్వీన్, జరీనా, వంశీ రాయల్ పాల్గొన్నారు.

ఎస్వీ యూనివర్సిటీలో

మాస్టర్ రోడ్లు ఆపండి

మంత్రి పెద్దిరెడ్డికి ఏఐఎస్ఎఫ్ వినతి పత్రం

విశాలాంధ్ర - తిరుపతి: ఎస్వి యూనివర్సిటీ లో మాస్టర్ ప్లాన్ రోడ్డు ను వేయకుండా సహకరించాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మంత్రి పెద్ది రెడ్డి రామచంద్రరెడ్డికి వినతిపత్రం ఇచ్చి రోడ్లు వేయడం వల్ల జరిగే నష్టాన్ని, సమస్యల గురించి తెలియచేయడం జరిగిందిస్పందించిన మంత్రి పెద్దిరెడ్డి యూనివర్సిటీ మాజీ విద్యార్థిగా విద్యార్థులకి అన్యాయం జరిగితే తను చూస్తూ ఎలా ఉంటానని, ఈ విషయం ఆల్రెడీ నా దృష్టికి రాగానే వెంటనే యూనివర్సిటీ వేసి రాజారెడ్డికి విద్యార్థులకి, యూనివర్సిటీ ప్రకతిష్టత దెబ్బ తినే విధముగా వున్నా ఈ మాస్టర్ ప్లాన్ రోడ్ల నిర్మాణం చేవట్టొద్దని ఆదేశం ఇవ్వడం జరిగిందని, అవసరం అయితే ప్రభుత్వం దృష్టికి ఈ విషయాన్నీ తీసుకెళ్లి యూనివర్సిటీకి అండగా ఉంటాని, ఈ రోడ్లు వేయడం వల్ల ఉస్మానియా యూనివర్సిటీ లాగ ఆక్సిడెంట్ లు జరిగే అవకాశం వుంది కాబట్టి కచ్చితంగా మాస్టర్ ప్లాన్ రోడ్లుకి తన కూడా వ్యతిరేకం అని తెలియచేసారు. ఈ కార్యక్రమం లో యూని వర్సిటీ అధ్యక్షులు సుందర్, నవీన్, శివ, సాయి పాల్గొన్నారు.

చంద్రబాబునాయుడు రోడ్ షో జయప్రదంచేయండి

-బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తిలో ఈ నెల 5వ తేదీ శనివారం నిర్వహించనున్న రోడ్ షోను జయప్రదం చేయాలని తెలుగుదేశం పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్‌ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి కోరారు. శ్రీకాళహస్తి పట్టణంలోని ఎన్టీఆర్ భవన్ లో మంగళవారం టీడీపీ ముఖ్యనేతల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్రంలో అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులను 14రోజుల పాటు 3వేల కిలోమీటర్ల దూరం పర్యటించి పరిశీలించాలని మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నిర్ణయించారన్నారు. ఇందులో భాగంగా ఈ నెల 5వ తేదీన రేణిగుంట మండల పరిధిలో అసంపూర్తిగా ఉన్న బాలాజీ రిజర్వాయరును పరిశీలిస్తారన్నారు. బాలాజీ రిజర్వాయరు వద్దకు ఉదయం 9గంటలకు చంద్రబాబు నాయుడు వస్తారన్నారు. అక్కడ రిజర్వాయరును పరిశీలించిన తరువాత మీడియాతో మాట్లాడుతారన్నారు. అనంతరం ఏర్పేడు మీదుగా శ్రీకాళహస్తికి రోడ్డు మార్గాన ఉదయం 11.30గంటల ప్రాంతంలో చేరుకుంటారని బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తెలిపారు. శ్రీకాళహస్తి పట్టణ శివారులోని ఏపీసీడ్స్ కూడలి నుంచి భేరివారిమండపం వరకు భారీ ర్యాలీ నిర్వహిస్తామన్నారు. అదేవిధంగా భేరివారి మండపం వద్ద సభ నిర్వహిస్తామన్నారు. ఈ సభకు శ్రీకాళహస్తి, తొట్టంబేడు, ఏర్పేడు, రేణిగుంట మండలాల నుంచి సుమారు 30వేల మందిని జనసమీకరణ చేయాలని ఆయన కోరుకున్నారు. ప్రతి నాయకుడు ప్రతిష్టాత్మకంగా భావించి జనసమీకరణకు సహకరించాలని బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. చంద్రబాబునాయుడు రాష్ట్రంలోని అసంపూర్తి ప్రాజెక్టులు సందర్శించే 14 రోజుల పాటు శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ప్రతి మండలంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని మండల నేతలను ఆయన కోరారు. వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను క్షేత్ర స్థాయిలో ప్రజలకు వివరించాలని ఆయన సూచించారు. ముఖ్యంగా శ్రీకాళహస్తిలో చంద్రబాబునాయుడు పర్యటను జయప్రదం చేయడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యేలు ఎస్సీవీనాయుడు, సత్రవాడ మునిరామయ్య, తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు నరసింహ యాదవ్, రాష్ట్ర కార్యదర్శులు గాలి చలపతినాయుడు, దశరథాచారి, రెడ్డివారి గురవారెడ్డి, తిరుపతి పార్లమెంటు తెలుగు మహిళ అధ్యక్షురాలు చక్రాల ఉష, రంగినేని చెంచయ్యానాయుడు, పొన్నారావు, విజయకుమార్, గాలి మురళినాయుడు, కామేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

పోలేరమ్మకు మున్సిపల్ చైర్మన్ ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - వెంకటగిరి : వెంకటగిరి మున్సిపాలిటీ పరిధిలో 24వ వార్డ్ మూలసాలి వీధిలో వెంకటగిరి మున్సిపల్ చైర్ పర్సన్ నక్కా భానుప్రియ ఆధ్వర్యంలోమన ప్రియతమ మహానేత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇటీవల వెంకటగిరి కి నేతను నేస్తం కార్యక్రమానికి విచ్చేసిన సందర్భంగా వెంకటగిరి వేల్పు శక్తి స్వరూపిణీ జగజ్జనని శ్రీశ్రీ శ్రీ పోలేరమ్మ అమ్మ వారి జాతరను ఇటీవల రాష్ట్ర పండుగగా చేసినందుకు గాను ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి మరియు తిరుపతి జిల్లా కమ్యూనిటీ డెవలప్మెంట్ బోర్డ్ చైర్మన్ మరియు వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంట ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీ నక్కా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వెంకటగిరి పోలేరమ్మ జాతర 17వ క్రీస్తు శతాబ్దం నుంచి ఎంతో ప్రసిద్ధిగాంచినది జాతరను చూసేందుకు రాష్ట్ర నలుమూలన నుంచి కాకుండా దేశ విదేశాల నుంచి వచ్చి దర్శించుకునే వాళ్లు ఎందరో, అటువంటి జాతరను రాష్ట్ర పండుగ చేసినందుకుగాను ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారుఈ కార్యక్రమంలో భాగంగా వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు లక్కమనేని కోటేశ్వరరావు , 21వ వార్డ్ కౌన్సిలర్ ఢిల్లీ బాబు గారు, జిల్లా సంయుక్త కార్యదర్శి చిట్టేటి హరికృష్ణ గారు మరియు వెంకటగిరి మునిసిపాలిటీ సచివాలయ కన్వీనర్ పులి ప్రసాద్ మరియు 17వ వార్డ్ కౌన్సిలర్ పూజారి లక్ష్మీ (విప్), 1వ వార్డ్ కౌన్సిలర్ సుబ్బారావు, 3వ వార్డ్ కౌన్సిలర్ ప్రభావతి, 4వ వార్డ్ కౌన్సిలర్ నారాయణ, 5వ వార్డ్ కౌన్సిలర్ శేఖర్, 6వ వార్డ్ కౌన్సిలర్ జానకి రామయ్య, 9వ వార్డ్ కౌన్సిలర్ కళ్యాణి, 12వ వార్డ్ కౌన్సిలర్ గోపాలకృష్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులపై అటవీ అధికారుల ప్రతాపం

------ జగనన్న లే అవుట్‌లో ఇళ్ల నిర్మాణానికి మోకాలడ్డు ------

విశాలాంధ్ర- బాలాయపల్లి : పేదోడి సొంతింటి కల నెరవేర్చాలని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జగనన్న కాలనీ ఆ గ్రామంలో పేదోడికి అందని ద్రాక్ష గానే మిగిలిపోయింది మండలంలోని చిలమనూరు గ్రామంలో గత 16 సంవత్సరాలుగా ఒకటో సర్వే నంబర్‌లో సుమారు 30 కుటుంబాలు గిరిజనులు గుడిసెలు నిర్మించుకొని నివాసం ఉంటున్నారు అయితే ఆ కాలనీ లోతట్టు ప్రాంతంలో ఉందని మట్టి తోలి చదను చేసి లేఅవుట్ నిర్మించి అందరికీ పట్టాలి స్తామని అధికార పార్టీ నాయకులు వారిని అక్కడినుండి వేరేచోట తాత్కాలికంగా నివాసం ఉండాలని సూచించారు దీంతో తమ సొంత ఇంటి కల నెరవేరుతుందని గంపెడు ఆశలతో ఉన్న ఇల్లు కూల దోచుకుని పక్కన తాత్కాలి కంగా చిన్న గుడిసెలు నిర్మించుకుని కాపురం ఉంటున్నారు దీంతో అధికార పార్టీ నాయకులు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో 20 లక్షల అరవై మూడు వేల వ్యయంతో జగనన్న లేఅవుట్ నందు మట్టితోలి చదును చేసి రోడ్లు నిర్మించి 40 మంది లబ్ధిదారులకు ఇల్లు పట్టాలు మంజూరు చేశారు 40 మంది లబ్ధిదా రులకు ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద ఇల్లు మంజూం`య్యాయి. శాశ్వత భవనాలు నిర్మించుకుంటా మని కోటి ఆశలతో భూమిపూజ చేయడానికి వెళ్లిన గిరిజనులకు ఫారెస్ట్ అధికారులు మంది మార్బలంతో ఇది ఫారెస్ట్ భూమి మీరు ఎలా నిర్మాణాలు చేపడతారు అంటూ గిరిజనులను బెదరగొట్టడంతో లబ్ధిదారులు బోరున విలపించారు మాకు జగన న్న ప్రభుత్వం ఇల్లు పట్టాలు ఇచ్చిందంటూ వాటిని పారెస్ట్ అధికారులకు చూపించగా వాటిని చూసిన ఫారెస్ట్ రేంజ్ అధికారి అవి చిత్తుకాగితాలంటూ దేనికి పనికిరావంటూ హేళన చేస్తూ గిరిజనులని అక్కడినుండి తరిమేశారు చేసేదేమీ లేక గిరిజనులు అక్కడి నుండి తమ గోడు ఎవరికి చెప్పుకోవాలో తెలియక బోరున విలపిస్తున్నారు ఇకనైనా ఉన్న తాధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని వారు కోరుతున్నారు.

దళితుల భూమి ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోండి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి మండలం నారాయణపురం సచివాలయ పరిధిలో దళితుల భూమి ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని జైభీమ్ ఆర్మీ వ్యవస్థాపకులు పులి శ్రీకాంత్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన మంగళవారం శ్రీకాళహస్తి ఆర్డీవో కేఎస్ రామారావును కలసి వినతిపత్రం సమ ర్పించారు. నారాయణపురం సచివాలయ పరిధిలోని గుంట కిందపల్లె సర్వే నంబరు: 8-1లో 2.95ఎకరాలు, సర్వే నంబరు :8-3లో 2.98ఎకరాల వ్యవసాయ భూమిని తమిళనాడు ప్రాంతానికి చెందిన ఏతూరు మునస్వామి కుమారుడు వెంకటేశు ఆచారి ఆక్రమించాడని ఆయన ఆరోపించారు. అంతేగాకుండా వారి పిల్లలకు ఎస్సీ కుల ధృవీకరణ పత్రాలు కూడా తీసుకుని పాఠశాలలో చేర్చారన్నారు. ఇలాంటి వారి కారణంగా అసలైన ఎస్సీలకు అన్యాయం జరుగుతోందన్నారు. ఈ భూమి, కుల ధృవీకరణ పత్రాలపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని పులి శ్రీకాంత్ కోరారు. ఈ కార్యక్రమంలో జైభీమ్ ఆర్మీపట్టణ అధ్యక్షులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ద్వితీయ సంవత్సరంలో పాసైన పద్మశాలి విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు

విశాలాంధ్ర - వెంకటగిరి : 2022 - 23 సంవత్సరంలో పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పాస్ అయిన పద్మశాలి కులానికి చెందిన విద్యార్థినీ, విద్యార్థు లకు వెంకటగిరి పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో.స్థానిక పద్మశాలీయుల కళ్యాణ మండపంలో వెంకటగిరి మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి.నక్కా భానుప్రియ, ఏపీ పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ నక్కా వెంక టేశ్వరరావు, ప్రముఖ వైద్యులు డాక్టర్ సంజీవ రాయుడు చేతుల మీదుగా... నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘం, వెంక టగిరి అధ్యక్షులు పోలిశెట్టి చెంచయ్య, అవ్వారు సత్యనారా యణ, బడిమల జయ శేఖర్, సామల లక్ష్మీపతి, కాసుల శివకు మార్, రమేష్, చిన్న సుబ్బారావు, శ్రీరాంబాబు, జొన్నాదుల శ్రీని వాసు లు,పదవ తరగతి,ఇంటర్ విద్యార్థులు వారితల్లిదండ్రులుపాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు మున్సిపల్ కార్యాలయాన్ని సిఐటియు ఆధ్వర్యంలోమంగళవారం పారిశుద్ధ్య కార్మికులు ముట్టడించారు. ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త పిలుపు మేరకు గూడూరు మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇటీవల రెండు రోజులపాటు రిలే దీక్షలు దిగిన కార్మికులు మున్సిపల్ కార్యాలయం తలుపులు తీయకుండా గేట్లు వేసి ఆందోళనకు దిగారు. దీంతో మున్సిపల్ కార్యాలయంలో కార్యకలాపాలు స్తంభించాయి. ఈ సందర్భంగా యూనియన్ కార్యదర్శి గోపి మాట్లాడుతూ మ దశల వారీగా సమస్యల పరిష్కారం కోసం నిరసన కార్యక్రమాలు చేపడుతున్నా అధికారులు కానీ, పాలకులు కానీ స్పందించడం లెదన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉంటూ పాదయాత్ర చేసిన సమయంలో కాంట్రాక్టు కార్మికులను క్రమబద్ధీకరిస్తామని హామీ ఇచ్చి నాలుగేళ్లు పూర్తయినా స్పందించకపోవడం ఐన్యాయమన్నారు. వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించని పక్షంలో సెక్రటేరియట్ ను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు జోగి శివ కుమార్, టీవీ. రమణయ్య, చంద్రయ్య, అడపాల ప్రసాద్, సురేష్, కార్మికులు పాల్గొన్నారు.

గల్లా అరుణకుమారికి ముక్కంటి ప్రసాదాలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యురాలు గల్లా అరుణకుమారి జన్మదినం పురస్కరించుకుని మంగళవారం అమరరాజా పరిశ్రమ ఆవరణలో అతిథిగృహంలో కలసి శ్రీకాళహస్తీశ్వరస్వామి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అదేవిధంగా గల్లా అరుణకుమారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. ఆమె మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దివంగత మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి సతీమణి బొజ్జల బృందమ్మ, తెలుగుదేశం పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్‌ఛార్జిబొజ్జలవెంకటసుధీర్‌రెడ్డి, బొజ్జల రిషితారెడ్డి పాల్గొన్నారు.

స్వామి వివేకానంద చరిత్ర పుస్తకాలు వితరణ

విశాలాంధ్ర - వెంకటగిరి : తిరుపతి జిల్లా, వెంకటగిరి పట్టణంలోని ఉన్నత పాఠశాలలో చదువుకున్న 1983 - 84 విద్యా సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులు బొడిగల బాలాజీ చంద్రశేఖర్, అమర్తలూరి చిట్టిబాబు మరియు వారి మిత్రబృందం తో కలిసి పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ శ్రీమతి. దొంతు శారద చేతుల మీదుగా .వెంకటగిరి పట్టణంలోని మహాత్మా గాంధీ గ్రంథాలయానికి "స్వామి వివేకానంద జీవిత చరిత్ర" కు సంబంధించిన పుస్తకాలను మరియు రాక్ లను వితరణగా అందజేశారు. బొడిగల బాలాజీ చంద్రశేఖర్ కీర్తిశేషులు బొడిగల రమణయ్య జ్ఞాపకార్థంగా స్వామి వివేకానంద జీవిత చరిత్రకు సంబంధించిన పుస్తకాలు అమర్తలూరి చిట్టిబాబు 2023 కీర్తిశేషులు అమర్తలూరి కృష్ణయ్య జ్ఞాపకార్థంగా పుస్తకాలరాక్‌లు వితరణగా అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ దొంతు శారద మాట్లాడుతూ. వెంకటగిరి పట్టణంలో ఉన్న విద్యార్థులు, విద్యావంతులు, ప్రజలు మహాత్మా గాంధీ గ్రంథాలయాన్ని సద్వినియోగం తీసుకోవాలని.అదేవిధంగా స్థానిక దాతలు గ్రంథాలయ అభివృద్ధికి తమ వంతు సహాయ, సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. మహాత్మా గాంధీ గ్రంథాలయానికి పుస్తకాలు, రాక్ లను బహుకరించిన దాతలకు ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా. దొంతు శారద ని దాతలు శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఇంకా ఆర్వీఎం పూర్వ విద్యార్థులు.తాళ్లూరు ప్రభాకర్, వెంకోటి బాబు, శ్రీధర్, నరసింహులు, సురేష్, పుణ్యం రెడ్డి పోలయ్య, గ్రంథాలయ అధికారి అంజయ్య అలిశెట్టి, పాఠకులు పాల్గొన్నారు.

సాయి సత్సంగ నిలయంలో కనకధార స్తోత్రం

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని పటేల్ వీధిలో ఉన్న శ్రీ సాయి సత్సంగ నిలయం, విజయ దుర్గ ఉపపీఠంలో శ్రావణమాసం పౌర్ణమి సందర్భంగా మంగళవారం సాయంత్రం శ్రీ మహాలక్ష్మి అమ్మవారి కనకధార స్తోత్రం 108 పర్యాయాల హెూమం నిర్వాహకులు కోటా సునీల్ కుమార్ స్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భక్తులు పూజా కార్యక్రమాల్లో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా కోట ప్రకాశం దంపతులు, కోట సునీల్ కుమార్ దంపతులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

బాధితురాలకి డయాలసిస్ పెంచన్ అందజేసిన కౌన్సిలర్

విశాలాంధ్ర - వెంకటగిరి : నేడు 12వ వార్డు లోని మల్లమ్మ దేవాలయం నందు కొత్తగా డయాలసిస్ పేషంట్ జింక రాజాకు "డయాలసిస్ పెన్షన్" పదివేల రూపాయలు నేడు అందజేయడం జరిగింది, పెన్షన్ మంజూరు చేసినందుకు గాను పెన్షన్ దారుడు మన ప్రియతమ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి మరియు వెంకటగిరి ప్రథమ పౌరురాలు మున్సిపల్ చైర్మన్ శ్రీమతి నక్కా భానుప్రియవారి కృతజ్ఞతలు తెలియజేసినారు.

టిడ్కో గృహాలపై ఆర్డీఓ సమీక్ష

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం ఆర్డీఓ ఎం. కిరణ్ కుమార్ టిడ్కో గృహాలపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడ్కో గృహాలలో లబ్ధిదారులు చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. టిడ్కో గృహ సముదాయాలలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటాటామన్నారు. జగనన్న లేఅవుట్లలో త్వరితగతిన ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయని పక్షంలో శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం. వెంకటేశ్వర్లు, మెప్మా పీడీ, లీడ్ బ్యాంక్ మేనేజర్, హౌసింగ్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

కడప ఉక్కు సాధనకు కలిసి రండి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: రాయలసీమ జిల్లాల హక్కు-కడప ఉక్కు పరిశ్రమ సాధనకు అన్ని రాజకీయ పార్టీలు కలిసి రావాలని సీపీఎం నియోజవర్గ ఇన్చార్జి అంగేరి పుల్లయ్య పిలుపునిచ్చారు. కడప ఉక్కు పరిశ్రమ స్థాపన సాధ్యం కాదన్న కేంద్ర మంత్రి నిత్యానంద రాయ్ మాటలను నిరసిస్తూ సీపీఎం ఆధ్వర్యంలో మంగళవారం శ్రీకాళహస్తి ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పుల్లయ్య మాట్లాడుతూ రాయలసీమకు బీజేపీ తీరని ద్రోహం చేస్తోందని మండిపడ్డారు. రాయలసీమ జిల్లాలకు ఒక్క కేంద్ర పరిశ్రమ కూడా లేకుండా మొండి చెయ్యి చూపుతోందన్నారు. కడప ఉక్కు పరిశ్రమ లాభదాయకం కాదని... స్థాపన సాధ్యం కాదని కేంద్ర మంత్రి చెప్పడం హాస్యాస్పదమన్నారు. మరి కడప ఉక్కు లాభదాయకం కానప్పుడు జిందాల్ కంపెనీకి ఎలా లాభాన్ని చేకూరుస్తోందని ఆయన ప్రశ్నించారు. రాయలసీమ జిల్లాలకు తలమానికంగా నిలుస్తుందనుకున్న మన్నవరం బెల్ ప్రాజెక్ట్ ను అడ్డుకుంటుంది బీజేపీ కాదా అని ఆయన ప్రశ్నించారు. రాయలసీమ జిల్లాలకు బీజేపీ ప్రభుత్వం తీరని అన్యాయం చేస్తుంటే అధికార పార్టీ వైసీపీ, ప్రతిపక్ష టీడీపీ, జనసేన ఎందుకు నిలదీయడం లేదని ధ్వజమెత్తారు.

ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్లకు తెగనమ్మేస్తున్న బీజేపీతో ఆ మూడు పార్టీలు అంటకాగడం దేనికి సంకేతమన్నారు. రాష్ట్రాన్ని, రాష్ట్ర ప్రజానీకాన్ని మోసం చేస్తున్న బీజేపీ, వైసీపీ, టీడీపీ, జనసేన రాజకీయ విధానాలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు. ఇకనైనా రాష్ట్ర ప్రయోజనాల రీత్యా కడప ఉక్కు సాధన కోసం రాజకీయ పార్టీలు కలిసి రావాలని కోరారు. అనంతరం ఆర్డీవో కార్యాలయ అధికారిణికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో దాసరి జనార్ధన్, గంధం మణి, పెనగడం గురవయ్య, నాగరాజు, కుమార్, వెలివేంద్రం, రాజా, అన్వర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

కర్ణాటక ఉప ముఖ్యమంత్రితో బియ్యపు మధు భేటీ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: కర్ణాటక ఉప ముఖ్యమంత్రి, ప్రముఖ పారిశ్రామిక వేత్త డీకే శివకుమార్‌ను బెంగళూరులోని ఆయన నివాసంలో మంగళవారం శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూ దనరెడ్డి సతీసమేతంగా మర్యాద పూర్వకంగా కలిశారు. కుటుంబ సభ్యుల క్షేమ సమాచారాలు ఒకరికొకరు తెలుసుకున్నారు. అదేవిధంగా తాజా రాజకీయ పరిస్థితులపై చర్చించుకున్నారు. డీకే శివకుమార్ కర్ణాటక ఉప ముఖ్యమంత్రిగా ఇటీవల పదవీ బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో బియ్యపు మధుసూదనరెడ్డి తన సతీమణి శ్రీవాణితో కలసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

ఎయిర్ ఇండియా సీఈఓతో తిరుపతి ఎంపీ భేటీ



విశాలాంధ్ర- తిరుపతి: ఢిల్లీలో నేడు ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ ముఖ్య కార్యనిర్వహణాధికారి అలోక్ సింగ్ గారిని తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి ఎయిర్ ఇండియా కార్యాలయంలో కలిశారు. ఆయనకి శ్రీవారి పుష్ప ప్రసాదంతో తయారు చేసిన జ్ఞాపికను అందజేశారు. తిరుపతి అంతర్జాతీయ విమా నాశ్రయం నుండి కువైట్‌కు నేరుగా ఎయిర్ ఇండియా ద్వారా అంతర్జాతీయ విమానాలు నడపాలని అభ్యర్థించారు. తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయానికి ఇటీవలి కాలంలో పెరుగుతున్న ప్రజాదరణ గురించి ఆయనకి చెబుతూ అంతర్జాతీయ విమానాలు నడపడం వలన ఈ ప్రాంతంలో అంతర్జాతీయ వాణిజ్యాన్ని సులభతరం చేయడానికి అవకాశం ఏర్పడుతుందని ఆయనకి వివరించారు. అందుకు ఎయిర్ ఇండియా సీఈఓ అలోక్ సింగ్ సానుకూలంగా స్పందించారని త్వరలో కొత్త విమానాలు రానున్నాయని సెప్టెంబర్ నుండి జనవరి మధ్యలో తిరుపతి నుండి కువైట్ కి విమానం నడిపేందుకు చర్యలు తీసుకొంటామని చెప్పారని ఎంపీ గురుమూర్తి తెలియజేసారు.

గ్రామీణ క్రీడలు ప్రోత్సహిద్దాం : ఎంపీడీవో

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : మండలంలోని గ్రామీణ ప్రాంతాలలో ప్రోత్సహించుటకు క్రీడా ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు కార్యాచరణ రూపొందించాలని ఎంపీడీఓ, డి.నరసిం హారావు అధికారులను ఆదేశించారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మంగళ వారం మండలంలో జరుగు "ఆడుదాం ఆంధ్ర" క్రీడ ఉత్సవాలు నిర్వహించుటకు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో క్రీడలు ప్రోత్సహిం చుటకు ఆడుదాం ఆంధ్ర క్రీడోత్సవాలు అక్టోబర్ 2 నిర్వహించే విధానం-2023-24పై "ఆడుదాం ఆంధ్రా" పండుగను గ్రామీణస్థాయి నుంచి మండలస్థాయి వరకు నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామ, సచివాలయాల పరిధిలో, మండల, పరిధిలో పండుగను నిర్వ హించనున్నారు.ఇందుకోసం అవసరమైన క్రీడా మైదానాలను గుర్తించాలని అధికారులకు సూచిం చారు. "ఆడుదాం ఆంధ్ర"లో భాగంగా క్రికెట్, బ్యాడ్మింటన్, వాలీబాల్, ఖో-ఖో, కబడ్డీ నిర్వ హించేం దుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలన్నారు. గ్రామీణ క్రీడలను ప్రోత్సహిం చాల న్నారు. గ్రామీణ యువత ఎక్కువగా భాగస్వామ్యమయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు, విజయవంతం అయ్యేవిధంగా చర్యలు చేపట్టాలని కోరారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ భార్గవి, ఈవోపీఆర్డి రాజశేఖర్, మండల విద్యాశాఖ రెండవ అధికారి ఆవుల ముని సుబ్రమణ్యం, పంచాయతీ కార్యదర్శులు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

టీటీడీ బోర్డుఎక్స్-అఫిషియో సభ్యునిగా కరికాలవలవన్ ప్రమాణస్వీకారం

విశాలాంధ్ర - తిరుమల : రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కరికాలవలవన్ సోమ వారం తిరుమల శ్రీవారి ఆలయంలో టీటీడీ బోర్డుఎక్స్-అఫిషియో సభ్యునిగా కరికాలవలవన్ ప్రమాణ స్వీకారం చేశారు. టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి ఆయన చేత ప్రమాణ స్వీకారం చేయిం చారు. అనంతరం వేదపండితులు తీర్థ ప్రసాదాలు అందించి ,వేదాశీర్వచనం అందజేశారు.ఈ సంద ర్భంగా ఆలయం వెలుపల కరికాలవలవన్ మీడియాతో మాట్లాడారు. తనకు ఈ అవకాశం కల్పించిన వేంకటేశ్వర స్వామి వారికి , ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. తిరుమలలో భక్తులకు ఇప్పటికే మెరుగైన వసతులు ఉన్నాయని చెప్పారు . స్వామివారి ఆశీస్సులు, బోర్డు, అధికారుల సహకారంతో భక్తులకు మరింత మెరుగైన వసతులు కల్పించేందుకు కృషి చేస్తానన్నారు.

స్విమ్స్- శ్రీపద్మావతి మహిళా వైద్య కళాశాలలో యం.బి.బి.ఎస్. కోర్సులో అడ్మిషన్స్ ప్రక్రియ ప్రారంభం

విశాలాంధ్ర -తిరుపతి: శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) యూనివర్శిటి శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాలలో యం.బి.బి.ఎస్. కోర్సు నందు 2023-24 విద్యాసంవత్సరానికి గాను అడ్మిషన్ ప్రక్రియ ప్రారంభమైంది.నీట్ ఎంట్రన్స్ ద్వారా (అల్ ఇండియా కోటా లో) ర్యాంకులను సాధించిన విద్యార్థులు స్విమ్స్- శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాల నందు యం.బి.బి.ఎస్. కోర్సులో ప్రవేశం పొందారు. తిరుపతికి చెందిన విద్యార్థిని కమటం లీనాసాయి జాతీయ స్థాయిలో 15063 ర్యాంకుసాధించి మొదటి అడ్మిషన్ పొందారు. అలాగే మహారాష్ట్ర రాష్ట్రమునకు చెందిన విద్యార్థిని లంకల్వాడే కేటకి కైలాస్ 102639 ర్యాంక్ సాధించి రెండవ అడ్మిసన్ పొందారు. టీటీడీ జేఈవో,స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి సదాభార్గవి మొదటి, మరియురొండవ అడ్మిషన్స్ ఆర్డర్ పత్రాలను విద్యార్థిని లకు అందజేశారు.ఈ సందర్భంగా స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి సదా భార్గవి మాట్లాడుతూ.ఆలిండియా కోటా ద్వారా పద్మావతి మహిళా వైద్య కళాశాలకు కేటాయించిన 26 సీట్లలో ఈ రోజు ఇద్దరు విద్యార్థినులు స్విమ్స్- యం.బి.బి.ఎస్. అడ్మిషన్స్ పొందారు. అడ్మిషన్స్ పొందిన విద్యార్థినులకు అభినందనలు తెలియచేసారు.ఈ కార్యక్రమంలో శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాలప్రిన్సిపాల్ డాక్టర్.శరణ్ బి.సింగ్, డిప్యూటీ డైరెక్టర్ డి.వి దిలీప్ కుమార్,కొబాకు భూపాల్ పాల్గొనడం జరిగినది.

ఆశా కార్మికుల సమస్యల పరిష్కారం కోసం జరిగే ధర్నాను జయప్రదంచేయండి

విశాలాంధ్ర - వరదయ్యపాలెం : ఏఐటియుసి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆశా కార్మికుల సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కార్యాలయల వద్ద జరిగే ధర్నా కార్యక్రమాలను జయప్రదం చేయాలని ఏఐటియుసి ఆశా వర్కర్స్ యూనియన్ నాయకుడు తరుణ్ కుమార్ కోరారు.వరద య్యపాలెం చిన్న పాండురు పిహెచ్‌సిల వద్ద సమావేశాలు నిర్వహించి ఆశా కార్మికులను కోరడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశా కార్మికులు అదనపు పని భారంతో ఇబ్బందులు పడుతున్నారని నాణ్యతలేని సెల్ ఫోన్లు ఇచ్చి 2 సిమ్ములతో నెట్వర్క్ అందక అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారని వారందరికీ నాణ్యమైన సెల్ ఫోన్లతో ఫోర్‌జి సిమ్‌లు ఇవ్వాలని .ఫోన్ ఆప్ ద్వారా అప్లోడ్ చేయడం గాని లేదా రికార్డ్స్ రాయడం కానీ ఒకే పని చేయాలని అలాగే ఈఎస్ఐ-పిఎస్ కల్పించాలి అని రిటైర్మెంట్ బెనిఫిట్స్ కింద ఐదు లక్షల రూపాయలు అలాగే జీతంలో సగభాగం పింఛనుగా ఇవ్వాలని గ్రూప్ ఇన్సూరెన్స్ కింద పది లక్షల రూపాయలు మంజూరు చేయాలని ఆశా కార్మికుల 15 డిమాండ్ల పరిష్కారం కోసం కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నా లో ఆశా కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ నాయ కులు ముని చంద్ర మరియు లలిత లక్ష్మి పద్మ వతి మరియు ఆశా కార్మికులు పాల్గొన్నారు.

ఘనంగా స్కౌట్స్ అండ్ గైడ్స్ స్కార్ఫ్ డే

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తిలోని ఆర్వీబిఎస్ ఉన్నత పాఠశాలలో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ స్కార్ఫ్ డేని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్కౌట్స్ అండ్ గైడ్స్ ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరికి స్కార్ఫ్ ను ధరింపజేశారు. అనంతరం ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరి స్కార్ఫ్ యొక్క ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల గైడ్ కెప్టెన్ సులోచన, జయశ్రీ, స్కౌట్ మాస్టర్ ఎస్ కె అజారుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.